




దొనకొండ వద్ద వర్షం లేక ఎదుగుదల లేని పత్తి మొక్కలు

చినుకు.. కినుక..!

- ఊరించి ఉసూరుమనిపించిన నైరుతి రుతు పవనాలు
- జూన్‌లో 35.4 శాతం లోటు వర్షపాతం
- ఖరీఫ్ సాగుకు అనుకూలించని వాతావరణం
- దుక్కులు దున్ని వాన కోసం రైతుల ఎదురు చూపు
- తొలకరి సాగుకు ముగుస్తున్న సమయం
- ప్రారంభం కాని ప్రధాన పంటల సాగు

జిల్లాలో మబ్బులు పట్టడం తప్ప వర్షం కురవడం లేదు. ఏ రోజుకారోజు భారీ వర్షం కురిసే రీతిలో మబ్బులు పడుతున్నా వానజాడ కనిపించడం లేదు. ఈ ఏడాది ముందే వచ్చిన నైరుతి రుతుపవనాలు ఊరించడం తప్ప వర్షించలేదు. పంటల సాగుకు వాతావరణం అనుకూలించక రైతులు గందరగోళపడుతున్నారు. తొలకరి పైర్లు వేసే జూన్‌లో దాదాపు 35శాతానికి పైగా లోటు వర్షపాతం నమోదైంది. ఈ ఏడాది మునుపెన్నడూ లేని విధంగా రోహిణికార్తెలో విస్తారంగా వర్షాలు కురిశాయి. దీంతో రైతులు ఉబ్బితబ్బిబ్బు అయ్యారు. చాలావరకు దుక్కులు దున్ని సాగుకు సిద్ధం చేశారు. ఆ తర్వాత జూన్‌లో వర్షాలు మొండికేశాయి. దీంతో ఆందోళన చెందుతున్నారు.

ఒంగోలు, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఏటా ఖరీఫ్ సీజన్‌లో సుమారు 4.63 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగవుతాయి. అధికారిక లెక్క ప్రకారం జూన్ 1 నుంచి సెప్టెంబరు ఆఖరు వరకు ఖరీఫ్ సీజన్ లెక్క. మే రెండో పక్షంలో జల్లులు ప్రారంభమవుతాయి. తొలకరి పైర్లు నువ్వు, పెసర, సజ్జ, పచ్చిరొట్ట ఎరువుల పంటలైన జనుము, జీలుగ, పిల్లి పెసర, ఇతర పశు గ్రాస పంటలు వేస్తారు. జూన్ ఆఖరు, జూలై తొలిపక్షం వరకు ఈ పైర్లు వేస్తుంటారు. మూడు నెలల్లో ఈ పంటలు చేతికి రావడంతోపాటు ఆ భూములలో రబీ సీజన్‌లో పొగాకు వరి, మినుము, మిర్చి, మొక్కజొన్న ఇతరత్రా పంటలు వేస్తారు. అదేసమయంలో ప్రధాన ఖరీఫ్ పంటలైన కంది, పత్తి, మిర్చి ఇతరత్రా పంటల సాగు జూన్ చివరి వారం నుంచి ప్రారంభిస్తారు. ఈ సమయంలో ఖరీఫ్‌కు సంబంధించి జిల్లాలో ప్రత్యేకించి పశ్చిమ ప్రాంతంలో ముమ్మరంగా సేద్యాలు, విత్తనాలు వేయడం, మొక్కలు నాటడం వంటి పనులు జరుగుతుంటాయి. ప్రస్తుత పరిస్థితి భిన్నంగా ఉంది. ఈఏడాది గతంలో ఎన్నడూ లేనివిధంగా రోహిణి కార్తెలో విస్తారంగా వర్షాలు కురిశాయి. అలాగే నైరుతిపవనాలు కూడా వారం ముందే వచ్చాయి. దీంతో ఈ సీజన్ బాగా ఉంటుందని రైతాంగం భావించింది. సాగుకు ముందుగానే ఉపక్రమించారు. ఆ తర్వాత వర్షాలు మొహం చాటేశాయి.

జూన్‌లోనూ లోటు వర్షపాతం

నైరుతి రుతుపవనాలు ఆశించిన మేర జూన్‌లో సాధారణ వర్షపాతం కూడా నమోదు కాలేదు. జూన్‌లో 58.0 మి.మీ. సాధారణ వర్షపాతంకాగా కేవలం 37.40 మి.మీ. మాత్రమే నమోదైంది. దాదాపు 35.40శాతం లోటు వర్షపాతమే కాక పడిన కొద్దిపాటి జల్లులు కూడా పెద్దగా ఉపకరించలేదు. దీంతో జూన్‌లో పంటల సాగు ముందుకు పోలేదు. మేలో 53.0 మి.మీ. సాధారణ వర్షపాతానికిగాను 113.0 మి.మీ. కురిసింది. కొన్ని మండలాల్లో మూడు, నాలుగు రెట్లు అదనంగా కూడా కురిసింది.

విత్తింది సుమారు 18 వేల ఎకరాల్లోనే..

సీజన్ సరిగా ఉంటే ఈ సమయానికి కనీసం 70నుంచి 75 వేల ఎకరాల్లో పంటలు వేయాలి. అలాగే ఖరీఫ్ ప్రధాన పంటల విత్తనాలు ముమ్మరంగా వేస్తుంటారు. కేవలం 18వేల ఎకరాల్లో మాత్రమే విత్తనం వేయగలిగారు. అందులోనూ సుమారు ఆరువేల ఎకరాల్లో పత్తి పంట కాగా దానిలో మూడొంతులు వేసవి పత్తిగా వేసిందే. తొలకరి పైర్లలో కీలకమైన నువ్వు పది వేల ఎకరాలకు 4వేల ఎకరాలలోపే సాగు కాగా సజ్జ 18వేల ఎకరాలకు వెయ్యి ఎకరాల్లోపే వేశారు. పెసర, పచ్చిరొట్ట ఎరువు పైర్లు ఇంకా వేయలేకపోగా మరో వారం పదిరోజులు గడిస్తే తొలకరి సాగుకు సమయం మించిపోయే పరిస్థితి. ఇక విస్తారంగా ఖరీఫ్‌లో సాగు చేసే ప్రధాన పంటలు చూస్తే దాదాపు లక్షా 7వేల ఎకరాలో సాగు చేసే కంది పంట ఇంకా ఒక్కశాతం కూడా విత్తనం పడకపోగా 70వేల ఎకరాలలో సాగు చేసే పత్తి ఆరువేల ఎకరాలలో మాత్రమే సాగు కాగా, ఇంచుమించు 63వేల ఎకరాలలో వేసే మిర్చి 33వేల ఎకరాలు వేసే వరితోపాటు ఇతర కీలక పంటలు సాగు ఆరంభమే కాలేదు. ఈ వారంలోనైనా వర్షలు పడితే దున్నిన భూములలో పంటలు వేసే అవకాశం ఉందని వర్షం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు.

దర్శి మండలం రాజంపల్లిలో ట్రాక్టర్‌తో పొలం దున్నుతున్న రైతు





మర్లపాడులో మహిళలతో మాట్లాడుతున్న మంత్రి స్వామి

తరలివస్తున్న మంత్రులు

- సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని మరింత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని సీఎం నిర్ణయం
- ఈ నెలాఖరులోపు జిల్లాకు ఒక కేంద్రమంత్రి, మరో ఐదుగురు రాష్ట్రమంత్రులు రాక
- ఐదో రోజూ కొనసాగిన కార్యక్రమం

ఒంగోలు, జూలై 6(ఆంధ్రజ్యోతి) : ఈ నెలలో జిల్లాలో పలువురు కేంద్ర, రాష్ట్రమంత్రులు పర్యటించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 2నుంచి సుపరిపాలనకు తొలి అడుగు పేరుతో ఇంటింటికీ టీడీపీ కార్యక్రమాన్ని ఆ పార్టీ చేపట్టిన విషయం విదితమే. దీనిని మరింత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబు స్థానిక ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలే కాకుండా ప్రతి ఒక్క నియోజకవర్గంలో కనీసం ఒక రోజైనా కేంద్ర, రాష్ట్రమంత్రులు కూడా పాల్గొనాలని ఆదేశించారు. అందుకోసం షెడ్యూల్ కూడా ప్రకటించారు. ఆ ప్రకారం ఈ నెలాఖరులోపు ఒక కేంద్రమంత్రి, ఐదారుగురు రాష్ట్ర మంత్రులు జిల్లాలో పర్యటించనున్నారు. అందులో జిల్లామంత్రి, ఇన్‌చార్జిమంత్రి తప్పనిసరిగా ఉండేలా షెడ్యూల్ రుపొందించారు. జిల్లాలో ఆయా నియోజకవర్గాలకు కేటాయించిన మంత్రుల పర్యటన సమయాలు పరిశీలిస్తే ఈనెలలోపు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు ఒంగోలు నియోజకవర్గంలో పాల్గొననున్నారు. అలాగే 10వ తేదీలోపు జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కనిగిరి, వైపాలెం నియోజకవర్గాల్లో, జిల్లామంత్రి స్వామి తన స్వంత నియోజకవర్గమైన కొండపితో పాటు సంతనూతలపాడులలో పాల్గొనాలి. పొరుగు జిల్లాకు చెందిన విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఈనెల 11నుంచి 20వ తేదీలోపు దర్శి నియోజకవర్గంలో, ఈనెల 21నుంచి 20లోపు మరో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గిద్దలూరులో పర్యటిస్తారు. అలాగే 21నుంచి 30వ తేదీలోపు మంత్రి సుభాష్ మార్కాపురంలో పాల్గొంటారు. ఇదిలా ఉండగా జిల్లాలో ఆదివారం కూడా ఉత్సాహంగా సుపరిపాలనలో తొలి అడుగు- ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం కొనసాగింది. మంత్రి స్వామి టంగుటూరు మండలం మర్లపాడులో పాల్గొనగా, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ నగరంలోని 47, 48 డివిజన్లలో, సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయకుమార్ చీమకుర్తి పట్టణంలోని ఆరో వార్డులో పాల్గొన్నారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పీసీపల్లిలో, గిద్దలూరులో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, దర్శి మండలం లంకోజనపల్లిలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావులు పాల్గొన్నారు. ఇతర ప్రాంతాల్లో స్థానిక నేతలు ఎక్కడికక్కడ కార్యక్రమాన్ని కొనసాగించారు.




వీరభద్రస్వామి, భద్రకాళి అమ్మవార్లకు పూజలు చేస్తున్న అర్చకుడు, సంతానం కోసం స్వామి నీటి బిందువుల కోసం దోసిళ్లు పట్టేందుకు వేచి ఉన్న భక్తులు

పాలంక క్షేత్రానికి పోటెత్తిన భక్తులు

- స్వామి దర్శనానికి నల్లమల అడవిలో కాలినడకన వెళ్లిన భక్తులు
- ఘనంగా తొలి ఏకాదశి పండుగ
- మూడు రోజుల ఉత్సవానికి ఏర్పాట్లు

ఎర్రగొండపాలెం రూరల్, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : కొంగు బంగారంగా ప్రసిద్ధి చెందిన పాలంక పుణ్య క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. ఎర్రగొండపాలెం మండలంలోని నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన పాలంక వీరభద్రస్వామి తిరునాళ్ల తొలి ఏకాదశి పర్వదినాన నిర్వహిస్తారు. అటవీ ప్రాంతంలో ఉండడంతో కేవలం తొలి ఏకాదశి పండుగ మూడు రోజులు మాత్రమే ఈ ప్రాంతానికి భక్తులకు దర్శనం ఉంటుంది. శనివారం నుంచే రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వేల సంఖ్యలో భక్తులు దర్శనానికి తరలివచ్చారు. పెద్ద కొండ మీద నుంచి ఆలయానికి సుమారు 3 కిలోమీటర్లు కాలినడకన వెళ్లి అక్కడ ఉన్న నీటి గుండంలో స్నానాలు ఆచరించి స్వామిని దర్శించుకున్నారు. పిల్లలు లేని దంపతులు ఆలయ ప్రాంగణంలో ఉన్న పంచలింగాలపై జాలువారే నీటి బిందువుల కోసం దోసిళ్లు పట్టారు. గతంలో మొక్కుకొని సంతానం కలిగిన వారు పిల్లాపాపలతో వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా కమిటీలు, పలు సంఘాల వారు ఏర్పాటు చేశారు. తహసీల్దార్ డీ మంజునాథరెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. వసతుల ఏర్పాట్లను పరిశీలించారు.

రేపటిలోపు ఎస్సీ విద్యార్థులు ఆధార్‌కు బ్యాంకు ఖాతాను
అనుసంధానం చేసుకోవాలి



ఒంగోలు నగరం, జూలై 6(ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం రెండో విడత కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఒకటో తరగతి తోపాటు ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ఎస్సీ విద్యార్థులు తమ ఆధార్‌కు బ్యాంక్ ఖాతాను అనుసంధానం చేసుకోవాలని జిల్లా సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎం.లక్ష్మానాయక్ తెలిపారు. అలా చేస్తేనే తల్లికి వందనం నిధులు విద్యార్థి బ్యాంకు ఖాతాకే జమవుతాయని పేర్కొన్నారు. అనుసంధానం చేసుకున్న బ్యాంకు ఖాతా కాపీని వారి పరిధిలోని గ్రామ, వార్డు సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్, వార్డు ఎడ్యుకేషన్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీకి అందజేయాలని సూచించారు. బ్యాంకు ఖాతాకు ఆధార్‌ను అనుసంధానం చేసుకోలేని వారు పోస్టల్ డిపార్టుమెంట్‌లో ఖాతాను తెరిచి ఎన్‌పీసీఐ పోర్టల్‌లో అనుసంధానం చేసుకోవాలని కోరారు. ఈ నెల 8వ తేదీలోగా ఈ ప్రక్రియపూర్తికావాలని తెలిపారు.

వైద్యశాలలు.. అభివృద్ధి నిధుల కోసం
ఎదురుచూపులు



- అత్యవసర సమయంలో వినియోగించేందుకు చిల్లిగవ్వ లేని పరిస్థితి
- ఆర్థిక సంవత్సరం ప్రారంభమై మూడునెలలు గడిచినా రూపాయి ఇవ్వని కేంద్రం
- జిల్లాకు రావాల్సిన రూ. 2.25 కోట్లు పెండింగ్

ఒంగోలు కలెక్టరేట్, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ వైద్యశాలలు అత్యవసరంగా వినియోగించుకొనే నిధులు లేక గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు రూపాయి కూడా మంజూరు కాక దీనావస్థలో ఉన్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడిచినా వాటి మంజూరుపై అతీగతీ లేదు. ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అత్యవసరంగా వినియోగించుకొనేందుకు కేంద్ర ప్రభుత్వం హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ(హెచ్‌డీఎస్) కింద ఏటా నిధులు మంజూరు చేస్తోంది. ఆ నిధుల ద్వారా ఆయా వైద్యశాలల్లో అత్యవసర మందులు కొనుగోలుతో పాటు అవసరమైన సదుపాయాలు కల్పిస్తారు. ప్రస్తుత సంవత్సరానికి జిల్లాకు రూ.2.25 కోట్లు రావాల్సి ఉంది.

కొన్ని ఆస్పత్రుల్లో పనిచేసే వైద్యాధికారులు త్వరలో నిధులు మంజూరు అవుతాయనే ఉద్దేశ్యంతో ముందుగానే మానవతా దృక్పథంతో అత్యవసర మందులు కొనుగోలు చేసి వినియోగిస్తున్నారు. ఆ నిధుల మంజూరు కోసం ఇటీవల మరోసారి ప్రతిపాదనలు కోరినట్లు సమాచారం. జిల్లా నుంచి ప్రతిపాదనలు పంపినా ఆ నిధులు ఇంకా మంజూరు కాలేదు. ఇదిలా ఉండగా జేఎస్ఎస్‌కే కింద రూ.1.08 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులను మూడు నెలలకు ఒకసారి కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తోంది. ఈ నిధులను గర్భిణులకు భోజనాలు, ఫ్యామిలీ ప్లానింగ్ సర్జరీలు, చిన్న పిల్లలకు వినియోగించేందుకు ఆయా వైద్యశాలకు కేటాయించారు. అయితే ప్రధానమైన హాస్పటల్ డెవలప్‌మెంట్ సొసైటీ నిధులు మంజూరు కాకపోవడంతో ప్రభుత్వ వైద్యశాలల్లో చిల్లిగవ్వ లేదు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి వెంటనే నిధులు మంజూరు చేయాలని వైద్యాధికారులు కోరుతున్నారు.



నిధులు వస్తే కేటాయింపు ఇలా...

కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే నిధులను హాస్పటల్స్ వారీగా కేటాయిస్తారు. జిల్లాలో ఏరియా హాస్పటల్స్ రెండు ఉండగా ఒక్కొక్క ఆస్పత్రికి ఐదు లక్షల రూపాయల చొప్పున కేటాయించాల్సి ఉంది. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు 8, ఎంసీహెచ్ ఒకటి ఉంది. ఈ ఆస్పత్రులు ఒక్కొక్కదానికి ఏడాదికి రూ.5లక్షలు ఇస్తారు. జిల్లాలో 69 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉండగా ఒక్కొక్క దానికి రూ. 1.75లక్షలు కేటాయిస్తారు. ఈ నిధుల ద్వారా ఆయా వైద్యశాలల్లో అత్యవసరమైన మందుల కొనుగోలుతో పాటు ఆయా వైద్యశాలల అబివృద్ధికి కోసం వినియోగిస్తారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న పీడీసీసీబీ చైర్మన్ డాక్టర్ సీతారామయ్య

రూట్ కెనాల్ చికిత్సలో టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి

ఒంగోలులోరాష్ట్ర స్థాయి డెంటల్ సదస్సులో వైద్యుల పిలుపు

7

రేషన్ పంపిణీ
వేగవంతం

- జిల్లాలో ఐదు రోజుల్లోనే 75 శాతం మందికి సరుకులు
- ప్రభుత్వం ఇచ్చిన సమయం కంటే ముందుగానే ముగింపు



7

హిందూ సంప్రదాయాలను సంరక్షించాలి


భక్తులతో రామాంజనేయ స్వామిజీ

మద్దిపాడు, జూలై 6(ఆంధ్రజ్యోతి): హిందూ సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ సంరక్షించాలని అహోబిలం చిన్న జీయర్ రామాంజనేయ స్వామిజీ పేర్కొన్నారు. ఆదివారం మద్దిపాడులోని రామాలయాన్ని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ స్వీయ ఆరాధన సర్వ ఆదరణ అన్న నినాదంతో ముందుకెళ్లామన్నారు. కార్యక్రమంలో రమేష్ రామానుజం, సాతులూరి నాగేశ్వరరావు, పెనుబర్తి చలపతిరావు, కనమర్లపూడి శివకుమార్, సుధాకరాచారి, చందోలు నరసింహారావు, శ్రీనాథ్, ఈదర సుబ్బయ్య, గౌరీ, అప్పలనాయుడు, నట్టే శ్రీనివాసరావు, పర్వతరెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీకి నివాళులు


నివాళులర్పిస్తున్న సూర్యకల్యాణ చక్రవర్తి

ఒంగోలు కలెక్టరేట్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జయంతిని ఆదివారం ఒంగోలులోని ఎన్ఎస్ కళ్యాణ చక్రవర్తి వికసిత భారత్ ఫౌండేషన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామ్‌ప్రసాద్ చిత్రపటానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నిడమానూరి సూర్యకళ్యాణచక్రవర్తి నివాళులర్పించారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శెగ్గం శ్రీనివాసరావు, కౌన్సిలర్ రాంబాబు, పిల్లి రాజేష్, వంశీకృష్ణ పాల్గొన్నారు.

త్వరలోనే లబ్ధిదారులందరికీ టిడ్కో ఇళ్లు

● ఎమ్మెల్యే దామచర్ల వెల్లడి


మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

ఒంగోలు కార్పొరేషన్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ టిడ్కో ఇళ్ళు అందజేస్తామని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ తెలిపారు. సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమాన్ని ఆదివారం నగరంలోని 47, 48వ డివిజన్‌లలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటికీ వెళ్ళి ప్రజలతో మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దామచర్ల మీడియాతో మాట్లాడుతూ గత అవినీతి వైసీపీకి గుణపాఠం చెప్పి, ప్రజలు మెచ్చిన పాలన ఏడాది పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. గత వైసీపీ హయాంలో టిడ్కో ఇళ్ళ పేరుతో లబ్ధిదారులకు తెలియకుండా బ్యాంకుల్లో రుణాలు తీసుకుని దోచుకున్నారని, అయితే ఎవరూ బ్యాంకులకు వడ్డీలు చెల్లించవద్దని చెప్పారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం బ్యాంకులకు వడ్డీ చెల్లించిందని దామచర్ల స్పష్టం చేశారు. అలాగే అర్హులందరికీ అన్ని సంక్షేమ పథకాలు అందించడానికి సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. నగరంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. స్థానిక సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒంగోలు మండలంలో..

ఒంగోలు(రూరల్): మండవారిపాలెం, చింతాయిగారిపాలెం గ్రామాల్లో ఆదివారం సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాలను టీడీపీ నాయకులు నిర్వహించారు. కార్యక్రమాల్లో సర్పంచ్ మండవ వెంకటసుబ్బయ్య, ఎం.శ్రీధర్ బాబు, మండవ చరణ్, కె.రాజా, బాబురావు, ఆంజనేయులు, చాపల సోమరాజు, శింగోతు ఏడుకొండలు, చాపల శ్రీను పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండండి

మంత్రి స్వామి ● అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని ఇంటింటికీ హామీ ● చీమకుర్తిలో ఎమ్మెల్యే బీఎన్ పర్యటన


మర్లపాడులో కరపత్రాన్ని అందజేస్తున్న మంత్రి స్వామి


చీమకుర్తిలో కరపత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

టంగుటూరు/ కొండపి, జూలై6 (ఆంధ్రజ్యోతి): ప్రజా ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం మండలంలోని మర్లపాడు గ్రామంలో ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. సంక్షేమ పథకాల అమలును అడిగితెలుసుకున్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, అన్నదాత సుఖీభవ పథకాలను ప్రభుత్వం త్వరలోనే అమలు చేస్తున్నదని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

తల్లికివందనం లబ్ధిదారులతో..

మర్రిపూడి: తల్లికి వందనం పథకం అమలుతో ప్రతి పేద కుటుంబం ఆనందంతో ఉందని మంత్రి స్వామి చెప్పారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనేందుకు మర్రిపూడికి వచ్చిన ఆయన తల్లికి వందనం లబ్ధిదారులు మాట్లాడారు. ఎస్సీ కాలనీకి చెందిన మరియదాసు, చిన్నక్క దంపతులకు ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. వారిలో చదువుతున్న నలుగురు పిల్లలకు రూ.52వేలు జమ అయ్యాయి. అదే కాలనీకి చెందిన గాలి ముట్టి మరియదాసు, లావణ్య దంపతులకు నలుగురు పిల్లలు ఉన్నారు. వీరికి రూ.52వేలు నగదు జమైంది. అంతే కాకుండా తమతల్లి నర్సమ్మకు నెలకు 6వేలు పింఛన్ క్రమం తప్పకుండా వస్తుందని మరియదాసు సంతోషంతో చెప్పారు. వారు మంత్రిని తమ గృహాలకు ఆహ్వానించి కృతజ్ఞతులు తెలిపారు.

ఎమ్మెల్యే బీఎన్‌కు ఘనస్వాగతం

చీమకుర్తి: చీమకుర్తి పట్టణంలో ఆదివారం జరిగిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. ఇంటింటా తిరుగుతూ కరపత్రాలను అందజేశారు. నెహ్రూనగర్‌వాసుల సమస్యలు పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మన్నం ప్రసాద్, కాట్రగడ్డ రమణయ్య, ముప్పూరి చలమయ్య, గొల్లపూడి సుబ్బారావు, యడ్లపల్లి రామబ్రహ్మం, రావిపాటి రాంబాబు, గొల్లపూడి కోటేశ్వరరావు, కందిమళ్ల గంగాధరరావు, తాతినేని రాము, రామారావు, సూరంపల్లి హనుమంతరావు, నారాయణ, శేషయ్య, నాగరాజు, సురేష్, సుధీర్, ఉన్నం సుబ్బారావు పాల్గొన్నారు.

పెంపుడు జంతువులతో అప్రమత్తంగా ఉండాలి

● ఎమ్మెల్యే దామచర్ల
● ఘనంగా జూనోసిస్ డే వేడుకలు


కుక్కకు టీకా వేస్తున్న ఎమ్మెల్యే జనార్దన్

ఒంగోలు కార్పొరేషన్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): పెంపుడు జంతువులపై ప్రేమతో పాటు యజమానులు అప్రమత్తంగా ఉండాలని, సకాలంలో టీకాలు వేయించడం ద్వారా వ్యాధుల నుంచి కాపాడుకోవచ్చని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ తెలిపారు. ప్రపంచ పెంపుడు జంతువుల దినోత్సవం (జూనోసిస్ డే) కార్యక్రమాన్ని ఒంగోలులోని జిల్లా పశు సంవర్థక శాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సంతపేటలోని ఆసుపత్రి వద్ద యాంటీ ర్యాబిస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ పెంపుడు జంతువులతో ఆనందం వెనుక అనారోగ్యం దాగివుందన్నారు. అయితే ఎప్పటికపుడు వ్యాధులు సోకకుండా వైద్య పరీక్షలు చేయించాలని చెప్పారు. తద్వారా జంతువుల నుంచి మనుషులకు ప్రాణాంతక వ్యాధుల రాకుండా అరికట్టవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ బి.రవి, డాక్టర్ డి.సురేంద్ర, డాక్టర్ జాకబ్ జక్రయ్య పాల్గొన్నారు. సుమారు 200పైగా పెంపుడు జంతువులకు టీకాలు వేశారు.

భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి పూజలు



ఒంగోలులో చెన్నకేశవస్వామికి, పెళ్లూరులో శ్రీజ్వాలాముఖీ అమ్మవారికి పూజలు


పెట్లూరులో సహజానంద భారతీస్వామిని దర్శించుకుంటున్న మంత్రి స్వామి, మారిటైం బోర్డు చైర్మన్ సత్య

ఒంగోలు కల్చరల్, జూలై 6(ఆంధ్రజ్యోతి): తొలి ఏకాదశి పండుగను ప్రజలు ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒంగోలు నగరంలోని పలు దేవాలయాలకు భక్తులు బారులుతీరారు. స్వామి వారికి పేలపిండి నివేదన చేసి భక్తులకు వితరణ చేశారు. స్థానిక కేశవస్వామిపేట శ్రీప్రసన్న చెన్నకేశవస్వామి దేవస్థానంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. ఈవో రావెళ్ల శివశంకర్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. అలాగే పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రంగారాయుడు చెరువుకట్టపై..

ఒంగోలు కలెక్టరేట్: వాకర్స్ అండ్ జిమ్ మేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రంగారాయుడు చెరువుకట్టపై తొలి ఏకాదశి పండుగను ఘనంగా నిర్వహించారు. పయనం మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్మన్ యక్కల తులసీరావు, బంగారయ్య, రాము, ఎస్టాన్‌బాషా, వెంకట్రావు, వెంకటేశ్వర్లు, హుస్సేన్, సామా సుబ్బారావు, దాసరి పేరయ్య, శ్రీదేవి, భారతి, షాలిని, విజయ, సుజన, పద్మావతి, లక్ష్మి, శ్రీలక్ష్మి, శ్యామల, లీల, సునీత, ఇందూరఫూస్సీ, పాండురంగారావు, శ్రీనివాసాచారి, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

పెళ్లూరు జ్వాలాముఖి ఆలయంలో..

ఒంగోలు(రూరల్): పెళ్లూరులో గల శ్రీగురునాథేశ్వరస్వామి సమేత శ్రీజ్వాలాముఖి అమ్మవారి దేవాలయంలో ఆదివారం తొలిఏకాదశిని పురస్కరించుకుని సామూహిక సత్యనారాయణవ్రతాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రసాద్‌స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. వ్రతాలలో 200 మంది దంపతులు పాల్గొన్నారు. అన్నదానం జరిగింది.

మంత్రి స్వామి, మారిటైం బోర్డు చైర్మన్ సత్య పూజలు

కొండపి: తొలి ఏకాదశి సందర్భంగా పెటూరులోని సహజానంద భారతీ స్వామి ఆలయ ఆరాధనోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి ఆలయం వద్ద స్వామి వారసులు మూలె కోటేశ్వరరావు, ఈవో మద్దినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. మంత్రి స్వామి, మారిటైంబోర్డు చైర్మన్ దామచర్ల సత్య స్వామి వారిని దర్శించుకున్నారు. నిర్వాహకులకు 15 వేల మందికి అన్నదానం జరిగింది. కార్యక్రమంలో గొర్రెపాటి రామయ్యచౌదరి, బత్తుల నారాయణస్వామి, చాగంరెడ్డి నరసారెడ్డి, తిప్పారెడ్డి కృష్ణారెడ్డి, కొర్రపాటి వసంతరాయుడు, కొమ్మాలపాటి రాఘవరావు, పెట్లూరు ఉపసర్పంచ్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

దత్తాత్రేయస్వామి ఆలయంలో..

మర్రిపూడి: తొలి ఏకాదశి సందర్భంగా మండలంలోని జువ్విగుంట గ్రామంలోని మొగిలిపురి దత్తాత్రేయ స్వామి ఆలయంలో మంత్రి స్వామి, ఏపీ మారిటైంబోర్డు చైర్మన్ దామచర్ల సత్యలు ప్రత్యేక పూజలు చేశారు.

బాబూ జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి


నివాళులర్పిస్తున్న అధికారులు, నాయకులు

ఒంగోలు నగరం, జూలై 6(ఆంధ్రజ్యోతి): మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలులో సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో స్థానిక నెల్లూరు బస్టాండ్ సెంటర్‌లో ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి డీడీ ఎం.లక్ష్మానాయక్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్యమాదిగ, నాయకులు ఆనంద్‌మాదిగ, సహాయ సాంఘిక సంక్షేమశాఖాధికారి రబియాబేగం, సూపరింటెండెంట్ మధుసూదనరావు తదితరులు నివాళులర్పించారు.

వైసీపీ కార్యాలయంలో..

ఒంగోలు కలెక్టరేట్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని ఆదివారం ఒంగోలులోని వైసీపీ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి చుండూరి రవిబాబులు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

'నా అన్వేషణలో కత్తి చంద్రయ్య' పుస్తకావిష్కరణ

ఒంగోలు కల్చరల్, జూలై 6(ఆంధ్రజ్యోతి): ప్రకాశం జిల్లా తొలి కలెక్టర్ కత్తి చంద్రయ్య జీవితంపై కత్తి కళ్యాణ్ రచించిన నా అన్వేషణలో కత్తి చంద్రయ్య పుస్తకావిష్కరణ ఆదివారం ఘనంగా జరిగింది. చంద్రయ్య 101వ జయంతి సందర్భంగా స్థానిక అంబేడ్కర్ భవన్‌లో ప్రముఖ నాటక రచయిత పాటిబండ్ల ఆనందరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రధాన వక్తగా ప్రముఖ కవి, విశ్లేషకులు బీరం సుందరరావు పుస్తక సమీక్ష చేశారు. కత్తి చంద్రయ్య పేద, బడుగు, బలహీన వర్గాలపై చూపించిన ప్రేమ, ఆప్యాయతలు, కలెక్టర్‌గా పాలనాపరమైన విధాన వ్యవహారాల గురించి వివరించారు. ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించి ఆయన సేవలు కొనియాడారు. కార్యక్రమంలో డాక్టర్ రావిపాటి ప్రసాద్‌రావు, శ్రీపతి ప్రకాశం, రచయిత కత్తి కళ్యాణ్, ప్రముఖ వైద్యులు విజయరాఘవరావు, ఆంజనేయులు, దళిత సంఘాల నాయకులు, కత్తి చంద్రయ్య అభిమానులు, సాహితీవేత్తలు పాల్గొన్నారు.

శ్రీవారివనం అభివృద్ధికి సహకారం

మద్దిపాడు, జూలై 6(ఆంధ్రజ్యోతి): మల్లవరంలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గల శ్రీవారి వనం అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని ఉపాధి హామీ పథకం డైరక్టర్ ఈజీఎస్.షణ్ముఖకుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఉపాధి హామీ పథకం అధికారుల బృందం శ్రీవారివనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయం వద్ద ఆహ్లాదకరంగా ఉండేందుకు మొక్కలు నాటి అభివృద్ధి చేయటం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో పీడీ జోసఫ్‌కుమార్, ఎంపీడీవో వి.జ్యోతి, శ్రీవనం కమిటీ గౌరవాధ్యక్షులు కావూరి వాసు, మర్నేని కృష్ణారావు, ప్రధానకార్యదర్శి బోయపాటి రవి, కార్యవర్గ సభ్యులు చుండూరి చలపతి, తేళ్ల వెంకటసుబ్బారావు, ఏపీవో ధనుంజయ్‌వర్మ, ఓలేటి వెంకట్రావు, పల్లకి రామసుబ్బారెడ్డి, మార్నేని సుబ్బారావు, కారుమూడు వెంకటేశ్వర్లు, చందోలు సుబ్బారావు, సర్పంచ్ నారా సుబ్బారెడ్డి, నరహరి రమణారెడ్డి, మన్నం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి


మాట్లాడుతున్న నాగేశ్వరరావు

మద్దిపాడు, జూలై 6 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని టీడీపీ మండలాధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం మద్దిపాడులో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఎమ్మెల్యే బీఎస్.విజయ్‌కుమార్ సహకారంతో మద్దిపాడులోని చెత్త సంపద కేంద్రాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి మందపల్లి శ్రీనివాసరావు, సీతారామపురం సర్పంచ్ మండవ శివానందరావు, రావిపాటి శ్రీనివాసరావు, మార్నేని రాఘవరావు, ఎంపీటీసీ బోయపాటి వీరాంజనేయులు, బోడపాటి సుబ్బారావు, బూరేపల్లి సర్పంచ్ రావిపాటి శేషయ్య, కృష్ణమోహన్‌రెడ్డి, మోపర్తి లాల్‌బహదూర్, మండవ ప్రతాప్, దేవబత్తిన ప్రసాద్, అన్నమనేని సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం


కమిటీని అభినందిస్తున్న క్లబ్ సభ్యులు

ఒంగోలు కలెక్టరేట్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఎలైట్ సిటిజన్స్ నూతన అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకున్నారు. ఆదివారం ఒంగోలులోని ఓ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. నూతన అధ్యక్షుడిగా గ్రంధి పార్థసారథి, ప్రధాన కార్యదర్శిగా బొమ్మిశెట్టి లక్ష్మణస్వామి, కోశాధికారిగా పద్మనాభుని నందకుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా క్లబ్ ఫౌండర్ కూరపాటి రమేష్ నూతన కార్యవర్గాన్ని సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ అధ్యక్షుడు గోపాలకృష్ణ, తమ్మన ఆంజనేయులు, పబ్బిశెట్టి జనార్దన్, అశోక్, పోకూరి నవీన్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

ఒంగోలు కల్చరల్, జూలై 6(ఆంధ్రజ్యోతి): తథాగత్ బోధివర్మ షూటోరియో కరాటే ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీ విజేతలకు ఆదివారం బహుమతులను ప్రదానం చేశారు. స్థానిక భాగ్యనగర్‌లో బ్లాక్‌బెల్ట్ 7వ డాన్ మాస్టర్ డి.వెంకటేష్, 5వ డాన్ కటారి రాజుల ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ సుమయ్ ఫాతిమా, చిట్టెం లక్కీ షాలోమ్‌లు బ్లాక్ బెల్ట్ మొదటి డాన్ సాధించారు. ఈ సందర్భంగా టూటౌన్ సీఐ మేడ శ్రీనివాసరావు విజేతలకు సర్టిఫికెట్లు అందజేశారు. నిర్వాహకులను అభినందించారు.

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

ఒంగోలు కలెక్టరేట్, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : ఈనెల 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏపీ మెడికల్ అండ్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కృష్ణమోహన్ కోరారు. ఒంగోలులోని సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు చీకటి శ్రీనివాసరావు, యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఉదయకిరణ్, ఆంజనేయులు, గురువారావు, బాష, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరానికి విశేష స్పందన

ఒంగోలు కలెక్టరేట్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఒంగోలులోని టీటీడీ కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. జీబీఆర్ ఫౌండేషన్ సహకారంతో జరిగిన ఈ శిబిరంలో 1,565 మంది వైద్యసేవలను పొందారు. ప్రముఖ వైద్యులు గోపాళం శివన్నారాయణ, బి.హరిబాబు, శ్రీధర్‌బాబు, రంజిత్ బాషా, సుందరప్రసాద్, సమీర్ వైద్యసేవలు అందించారు. రెండు నెలలకు సరిపడా మందులను కేవలం రూ.200లకే అందజేశారు. శిబిరం నిర్వహణకు ప్రముఖ వైద్యులు జవహర్, రావర్లకు చెందిన ఢాకా చింపిరిరెడ్డి వెంకమ్మల జ్ఞాపకార్థం ఢాకా సుబ్బారెడ్డి రూ.10వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించినట్లు మెడికల్ క్యాంపు కన్వీనర్ మాదాల వెంకటరావు తెలిపారు.

ఘనంగా ప్రేమ ప్రవాహిని రథోత్సవం

ఒంగోలు కల్చరల్, జూలై 6(ఆంధ్రజ్యోతి): భగవాన్ సత్యసాయిబాబా 100వ జన్మదినోత్సవం సందర్భంగా ఆదివారం సాయంత్రం ఒంగోలు నగరం మంగమూరురోడ్డులోని శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రేమ ప్రవాహిని రథోత్సవం ఘనంగా జరిగింది. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై సత్యసాయిబాబా చిత్రపటాన్ని ఉంచి పూజలు చేశారు. సేవాసమితి కన్వీనర్ కోడెల శ్రీనివాసరావు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పశువైద్యశాలకు కుర్చీల బహూకరణ

ఒంగోలు కార్పొరేషన్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ జూనోసిస్ డే పురస్కరించుకుని ఆచార్య ఎన్జీరంగా సర్వీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒంగోలులోని బహుళార్థ పశు వైద్యశాలకు రూ.22వేలు విలువైన 30 కుర్చీలను ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ చేతులమీదుగా బహూకరించారు. కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, ఫౌండేషన్ అధ్యక్షులు ఆళ్ళ వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు నాదెండ్ల చంద్రశేఖర్‌రావు, నామినేని మోహన్‌రావు, ప్రధానకార్యదర్శి చుంచు శేషయ్య, సభ్యులు మండవ శ్రీనివాసరావు, మోపర్తి సాంబశివరావు, గుండ్లవరపు కోటేశ్వరరావు, బోడపాటి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కల్లంవారిపాలెం ఎడ్లకు ప్రథమ బహుమతి

కొత్తపట్నం,జూలై 6(ఆంధ్రజ్యోతి): అల్లూరు గ్రామంలో గత రెండు రోజులుగా జరిగిన ఎడ్ల బండి పోలురాథా పోటీల్లో కల్లంవారిపాలెంకు ఎడ్ల జతకు ప్రథమ బహుమతి లభించింది. ఈ పోటీలు ఆదివారం పొద్దు పోయే వరకు కొనసాగాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాలకు చెందిన పశుపోషకులు తమ ఎడ్లను ఈ పోటీలకు తీసుకువచ్చారు. ఈ పోటీల్లో కల్లంవారిపాలెంకు చెందిన కల్లం సాయిశివారెడ్డి ఎడ్ల జత ప్రథమ బహుమతి రూ.35 వేల నగదును సొంతం చేసుకున్నాయి. పందిళ్ళపల్లికి చెందిన పాలపర్తి మూగయ్య ఎడ్ల జతకు ద్వితీయ స్థానం దక్కింది. వీరికి రూ.25 వేల నగదు బహుమతిని అందజేశారు. ఆవులదొడ్డి కొత్తగొల్లపాలెంకు చెందిన గోగినేని సాయిచౌదరికి చెందిన ఎడ్ల జత తృతీయ స్థానంలో నిలిచి రూ.20 వేల బహుమతిని అందుకున్నారు. పెదనందిపాడుకు చెందిన దొప్పలపూడి వినోద్‌కుమార్‌చౌదరి ఎడ్లు నాలుగో స్థానం, పాత చీరాలకు చెందిన ఎస్ఎస్‌వీరెడ్డి ఎడ్లు ఐదవస్థానం, క్రిష్ణాజిల్లా కల్లంవారిపాలెంకు చెందిన కల్లం అనుషారెడ్డి జతకు ఆరోస్థానం, స్వర్ణ గ్రామానికి చెందిన పోతురాజు అంజలి జతకు ఏడవస్థానం, కడవకుదురుకు చెందిన కొక్కు మనోహర్‌రెడ్డి ఎడ్ల జతకు ఎనిమిదో స్థానంలో నిలిచాయి. దాతలు సింగమనేని చంద్రశేఖర్, జాజుల వంశీకృష్ణ, జెట్టి శశిధర్‌రెడ్డి, ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, బంకా వెంకయ్య, బీళ్లా రాంబాబు, ఆళ్ల శ్రీకాంత్‌రెడ్డి, పులి శ్రీనివాసరావు నగదు బహుమతులను విజేతలకు అందజేశారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం


కరపత్రాలను అందజేస్తున్న జయంత్‌బాబు

మద్దిపాడు, జూలై 6(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్నట్లు టీడీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ మండవ జయంత్‌బాబు పేర్కొన్నారు. ఆదివారం బసవన్న పాలెంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. కరపత్రాలను పంచారు. కార్యక్రమంలో మండవ గోపీచంద్, శేషగిరిరావు, కొప్పోలు విశ్వనాథం, రెబ్బవరపు ప్రభాకర్‌రావు, మండవ గోవిందరాజులు, తుమ్మల వీరాంజనేయులు, మారెళ్ల మాధవరావు పాల్గొన్నారు.


ఇడుపూరు-2 పునరావాసకాలనీ ముఖద్వారం


ఇడుపూరు కాలనీలో
తలుపులు ధ్వంసమై చిల్లచెట్లలో ఉన్న పంచాయతీ భవనం


చిల్లచెట్లతో మూసుకుపోయిన
పునరావాస కాలనీలోని రహదారి

పునరావాసం పరిహాసం

దుస్థితిలో వెలిగొండ నిర్వాసితుల కాలనీలు


పునరావాస కాలనీలో మట్టిరోడ్డుగా మారిన సిమెంట్ రోడ్డు


తోకపల్లి వద్ద ఏర్పాటు చేసిన
సుంకేసుల పునరావాసకాలనీ ముఖద్వారం

వెలిగొండ ప్రాజెక్ట్ కోసం భూములు, నివాసాలు త్యాగం చేసిన వారికి పదికాలాల పాటు పునరావాసం ఏర్పాటు చేస్తామని చెప్పిన పాలకులు చేతల్లో వారిని విస్మరిస్తున్నారు. నిర్వాసితుల కోసం నిర్మిస్తున్న కాలనీలను గత ఐదేళ్లూ వైసీపీ పాలకులు పట్టించుకోకుండా వదిలేయడంతో అంతకు ముందు కట్టిన సామాజిక అవసరాల కట్టడాలన్నీ నేడు శిథిలావస్థకు చేరుకున్నాయి. భవనాలకు పెట్టిన తలుపులు కిటికీలు పగిలిపోయి ఆకతాయిలకు అడ్డాగా మారాయి. కంపచెట్ల మధ్య కమ్యూనిటీ భవనాలు వెక్కిరిస్తూ కనిపిస్తున్నాయి. కాలనీల్లో నిర్మించిన సిమెంటు రహదారులు కూడా శిథిలమవుతున్నాయి. కొన్నిదారుల్లో నడిచేందుకు కూడా అవకాశం లేకుండా చిల్లచెట్లు పెరిగిపోతున్నాయి. నిర్వాసితుల సమస్యలు గాలికొదిలేసిన గత వైసీపీ కనీసం పునరావాస కాలనీల్లోని పనులు చేపట్టినా ఈ దుస్థితి వచ్చేది కాదని పలువురు విమర్శిస్తున్నారు. పునరావాస కాలనీల్లోని నిర్మాణాలు మళ్లీ పునర్నిర్మించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇడుపూరు, తోకపల్లి వద్ద ఉన్న పునరావాస కాలనీల్లో నెలకొన్న దుస్థితికి నిదర్శనమే ఈ దృశ్యాలు.

- త్రిపురాంతకం, ఆంధ్రజ్యోతి


కాలనీలో ఎందుకూ పనికిరాకుండా పోతున్న వ్యాపార సముదాయాలు


కంపచెట్లతో నిండిన కమ్యూనిటీ భవనం


తాళాలు వేసి ఉన్న ఒంగోలు బాలాజీనగర్‌లోని అర్బన్ హెల్త్‌సెంటర్

అర్బన్ హెల్త్‌సెంటర్ మూత

- విధులు నిర్వహించకుండా తాళాలు
- రోగులను పట్టించుకోని పరిస్థితి

ఒంగోలు కలెక్టరేట్, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : పట్టణ అర్బన్ ప్రాథమిక హెల్త్ కేంద్రాలలో పనిచేసే వైద్యాధికారులు, ఉద్యోగులు సిబ్బంది ఇష్టారాజ్యంగా మారింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆయా కేంద్రాలు నడవాల్సి ఉన్నా పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ వైద్యశాలల్లో అనేక మార్పులు తీసుకొని వచ్చినా పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది. ప్రతిరోజూ సమయానుకూలంగా విధులు నిర్వహించాల్సిన ఉద్యోగులు అది తమకు కాదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. జిల్లాలో 19 పట్టణ అర్బన్ ప్రాథమిక హెల్త్ కేంద్రాలు ఉండగా జిల్లా కేంద్రమైన ఒంగోలులో 9, మార్కాపురంలో నాలుగు, కనిగిరిలో రెండు, గిద్దలూరు రెండు, దర్శి పొదిలిలో ఒక్కొక్కటి ఉన్నాయి. ఆయా కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాల్సిన పరిస్థితి ఉంది. కానీ పట్టణ కేంద్రాల్లో పనిచేసే ఉద్యోగులు వారి సమయానుకూలంగా ముఖ హాజరు వేసి వెళ్లిపోతున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లా కేంద్రమైన ఒంగోలులోని అర్బన్ ప్రాథమిక హెల్త్ కేంద్రాల పరిస్థితి మరింత అధ్వానంగా ఉంది. ఆదివారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పనిచేయాల్సి ఉంది. సెలవు రోజున ఇద్దరు స్టాఫ్ నర్సులు తప్పని సరిగా విధుల్లో ఉండాల్సి ఉంది. కానీ ఒంగోలులోని బాలాజీనగర్‌లోని ఆరోగ్య కేంద్రం ఆదివారం మూతపడింది. సాయంత్రం నాలుగు గంటలకు విధులు ముగిసిన తర్వాత వెళ్లాల్సిన ఉద్యోగులు తమది కాదన్నట్లుగా కేంద్రానికి తాళాలు వేసి వెళ్లిపోవడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

రూట్ కెనాల్ చికిత్సలో టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి

- ఒంగోలులో ఘనంగా రాష్ట్రస్థాయి డెంటల్ డాక్టర్స్ కాన్ఫరెన్స్

ఒంగోలు కార్పొరేషన్, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : ప్రస్తుత ఆధునిక యుగంలో అందుబాటులోకి వస్తున్న టెక్నాలజీని అందిపుచ్చుకుని రూట్ కెనాల్ చికిత్సలో దంత వైద్య సేవలను మరింత విస్తృతం చేయాలని ఏపీఎంసీఏ సభ్యులు డాక్టర్ సుబ్బానాయుడు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఐఎంఏ హాలులో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన డెంటల్ డాక్టర్స్ కాన్ఫరెన్స్‌లో ఆయనతోపాటు పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ కామేపల్లి శీతారామయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా సుబ్బానాయుడు మాట్లాడుతూ దంత సమస్యలలో వస్తున్న మార్పులకు అనుగుణంగా టెక్నాలజీని అందిపుచ్చుకోవాలన్నారు. డాక్టర్ కామేపల్లి శీతారామయ్య మాట్లాడుతూ రూట్‌కెనాల్‌లో వస్తున్న మార్పులకు అనుగుణంగా డాక్టర్‌లు మరింతగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే తొలిసారిగా డెంటల్ డాక్టర్‌లకు శిక్షణ ఇవ్వడం అభినందనీయం అన్నారు. ఐడీఏ జిల్లా సెక్రటరీ డాక్టర్ మండవ సుభాష్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో నిరంతర డెంటల్ ఎడ్యుకేషన్‌పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. అధ్యక్షుడు డాక్టర్ తుమ్మల రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే తొలిసారిగా ఒంగోలులో శిక్షణ నిర్వహిస్తున్నామని,వృత్తి నైపుణ్యాన్ని పెంచుకునేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో జీజీహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నామినేని కిరణ్ కుమార్, డాక్టర్ కల్యాణ్ వర్ధన్, డాక్టర్ విశ్వ అయోధ్యతోపాటు పలువురు డెంటల్ డాక్టర్లు పాల్గొన్నారు.

ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక బృందం పర్యటన

- డిప్యూటీ సీఎం ఆదేశాలతో కదిలిన రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ అధికారులు


కమ్మవారిపల్లి గ్రామంలో పర్యటిస్తున్న
పంచాయతీరాజ్ రాష్ట్ర బృందంతో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి, జూలై 6(ఆంధ్రజ్యోతి): డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆదేశాలతో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్, జిల్లా ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ బృందం అధికారులు ఆదివారం కనిగిరి ప్రాంతంలోని ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. ఇటీవల మార్కాపురంలో జరిగిన కార్యక్రమానికి వచ్చిన డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌ను ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర కలసి కనిగిరి ప్రాంతంలో ప్రజలు మంచినీటి సమస్య, ఫ్లోరైడ్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారిని ఆదుకోవాలని కోరారు. ఈక్రమంలో ఉప ముఖ్యమంత్రి ఆదేశాలమేరకు రాష్ట్ర పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ షణ్ముఖ్‌కుమార్, అడిషనల్ కమిషనర్ నేతృత్వంలో కనిగిరి మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డితో కలసి పర్యటించారు.

నీటిని పరీక్షించిన అధికారులు

కమ్మవారిపల్లి గ్రామంలోని ప్రజల స్థితిగతులను, అక్కడ బోరునీటిని పరిశీలించి పరిక్షించారు. ఈ పరీక్షలో కమ్మవారిపల్లి గ్రామంలో 6.5శాతం ఫ్లోరైడ్ శాతం ఉండటం పట్ల అధికారులు నిర్ఘాంతపోయారు. పునుగోడు గ్రామ ఎస్సీ కాలనీలో ప్రాథమిక పాఠశాలలో ఉన్న బోరు నీటిని పరిశీలించగా 2.6 ఫ్లోరైడ్ శాతం ఉన్నట్లు తేలింది. అనంతరం ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విశ్వనాథరెడ్డి ఆధ్వరంలో పునుగోడు రామతీర్థం వాటర్ సరఫరా పంపింగ్ హౌస్‌ను పరిశీలించారు. రామతీర్థం నుంచి వచ్చే నీరు ఏఏ మండలాల్లోని ఏఏ గ్రామాలకు సరఫరా చేసేది రూట్‌మ్యాప్ ద్వారా అధికారులకు వివరించారు. రామతీర్థం నుంచి వచ్చే పైపులైను పూర్తిగా దెబ్బతిన్నదని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. కొత్త పైపులు వేయిస్తే భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఉండవని వివరించారు. ప్రత్యేక నిధులు మంజూరు చేయించి ప్రజలను ఆదుకోవాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. కొత్త పైపులైను ఏర్పాటుకు సంబంధిత మంత్రిత్వశాఖకు నివేదిక అందజేస్తామని అధికారులు తెలిపారు.

వ౦ండ ల౦

లోని గురువాజీపేట కొండ ప్రాంతంలో 2015లో చేసిన వాటర్‌షెడ్ పనులను పరిశీలించారు. పెరిగిన చెట్లను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. సమీపంలోని నీటి తొట్టి ను, ఫారం పాంట్స్ పనులను పరిశీలించారు. వీరి వెంట డ్వామా పీడీ జోసఫ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ సురేష్‌బాబు, డీఈ విశ్వనాథరెడ్డి, జేఈలు పవన్, శ్రీకాంత్, మోహన్‌రావు, రమేష్, డ్వామా ఏపీడీ చంద్రశేఖర్‌రెడ్డి, ఏపీవోలు నజీర్‌బాషా, సుధాకర్, జేఈ మల్లికార్జున్, టీడీపీ నాయకులు, ముచ్చుమూరి చెంచిరెడ్డి, బాలు ఓబుల రెడ్డి, పునుగోడు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలి ఇంట్లో చోరీ

- రూ. పది లక్షల విలువైన సొత్తు అపహరణ

ఒంగోలు క్రైం,జూలై6(ఆంధ్రజ్యోతి):తాళం వేసిన ఇంటి తలుపులు పగులకొట్టి సుమారు పది లక్షల విలువైన సొత్తును దొంగలు అపహరించుకు వెళ్లారు. ఈ సంఘటన స్థానిక అంబేడ్కర్ భవన్ సమీపంలోని ఇందిరా కాలనీలో ఉపాధ్యాయురాలు ఇలారి శిరిష ఇంట్లో జరిగింది. వివరాలలోకి వెళితే శిరీష సీఎస్‌పురం మండలం అంబవరంలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తోంది. అమె గత సోమవారం అంబవరం వెళ్లి ఆదివారం ఉదయం ఇంటికి వచ్చారు. ఇంటి తలుపు తాళాలు పగుల కొట్టి ఇంట్లో ఉన్న బీరువాలో సామానులు చిందరవందరగా పడవేశారు. బీరువాలో పెట్టిన పదిన్నర సవర్ల బంగారం ఆభరణాలు (సుమారు పదిలక్షలు విలువ చేసే) దొంగలు అపహరించుకెళ్లారు. ఈమేరకు ఒంగోలు వన్‌టౌన్ పోలీసులకు బాధితురాలు ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇన్‌చార్జి ఏసీగా డీసీఈబీ కార్యదర్శి

ఒంగోలు విద్య, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్(ఏసీ) ఇన్‌చార్జి బాధ్యతలను డీసీఈబీ కార్యదర్శి ఎం. శ్రీనివాసరావుకు అప్పగిస్తూ డీఈవో కిరణ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు ఇక్కడ ఏసీగా పనిచేసిన కే శివకుమార్ బాపట్ల డీఈవో కార్యాలయానికి వెళ్లారు. దీంతో ఆయన స్థానంలో డీసీఈబీ కార్యదర్శికి బాధ్యతలు అప్పగించారు.

విద్యా కార్యక్రమాలపైనే దృష్టి

- జిల్లా, మండల అకడమిక్ ఫోరమ్‌ల ఏర్పాటు

ఒంగోలు విద్య, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ పూర్తి కావడంతో టీచర్లు కొత్త స్థానాల్లో చేరి కుదురుకున్నారు. ఇక నుంచి పాఠశాలల్లో అకడమిక్ కార్యక్రమాలపైనే దృష్టి కేంద్రీకరించారు. విద్యార్థులు ఏ సబ్జెక్టుల్లో, ఏఏ అంశాల్లో వెనుకబడి ఉన్నారోగుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని పాఠశాల విద్యా డైరెక్టర్ విజయరామరాజు ఆదేశాలు జారీ చేశారు. విద్యా కార్యక్రమాలను మానిటర్ చేసేందుకు జిల్లా, మండల స్థాయిల్లో అకడమిక్ ఫోరమ్‌లు ఏర్పాటు చేయనున్నారు. జిల్లా స్థాయి అకడమిక్ ఫోరమ్‌లో జిల్లా విద్యాశాఖాధికారి, డైట్ ప్రిన్సిపాల్, డీసీఈబీ కార్యదర్శి, సమగ్ర శిక్ష ఏఎంవో, మండల స్థాయి అకడమిక్ ఫోరమ్‌లో మండల విద్యాధికారులు-1,2, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు ఒకరు, ఒక సీఆర్‌పీ సభ్యులుగా ఉంటారు. విద్యార్థులు ఏఏ సబ్జెక్టుల్లో వెనుకబడి ఉన్నారో గుర్తించి వారికి శిక్షణ ఇచ్చేందుకు ఆయా సబ్జెక్టుల్లోని నిష్ణాతులైన టీచర్లను ఎంపిక చేసి వారితో శిక్షణ ఇప్పిస్తారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా పనిచేయాలి. జిల్లా, డివిజన్, మండల స్థాయి విద్యాధికారులందరూ విధిగా ప్రతిరోజు పాఠశాలలను తనిఖీ చేయాల్సిందేనని ఆదేశాలు జారీ చేశారు. ఎంఈవోలు ఉదయం 9గంటల లోపు ఎంఆర్సీలుగానీ, పాఠశాలల్లో కానీ ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా హాజరు నమోదు చేయాలి. డీఈవో, ఉప విద్యాధికారులు, మండల విద్యాధికారులు ఏ రోజుకారోజు ఏ పాఠశాలలను తనిఖీ చేయాల్సింది పాఠశాల విద్యాడైరెక్టర్ కార్యాయంనుంచి నిర్దేశిస్తారు మండల విద్యాధికారులు హైస్కూళ్లలో మధ్యాహ్న భోజన తనిఖీలకు మాత్రమే పరిమితం కాకుండా విద్యార్థులు పాఠశాలలకు గైర్హాజరైతే వారి తల్లిదండ్రులతో ఫోన్‌లో మాట్లాడటం లేదా వారిళ్లకు వెళ్లి పిల్లలను పాఠశాలలకు రప్పించేలా చర్యలు తీసుకోనేలా చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఒంగోలు ట్రిపుల్ ఐటీలో 827 సీట్ల భర్తీ

ఒంగోలు విద్య, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : రాజీవ్‌గాంధీ సాంకేతిక వైజ్ఞానిక విశ్వవిద్యాలయం(ఆర్జీయూకేటీ) పరిధిలోని ఒంగోలు ట్రిపుల్ ఐటీలో 2025-26 విద్యా సంవత్సరానికి ప్రీయూనివర్శిటీ కోర్సు(పీయూసీ)లో 827 మందికి ప్రవేశాలు లభించాయి. శనివారంతో నూజివీడు ట్రిపుల్‌ఐటీలో అడ్మిషన్ల కౌన్సెలింగ్ ముగిసింది. గతంలో ఎన్నడూలేని విధంగా 183 సీట్లు భర్తీ కాకుండా మిగిలిపోయాయి. మొత్తం 1,010 సీట్లకు అడ్మిషన్ల కౌన్సెలింగ్ నిర్వహించగా 827 మంది మాత్రమే హాజరయ్యారు. ట్రిపుల్‌ఐటీలో మొదటి సంవత్సరం వెయ్యి సీట్లు, అదనంగా 100 సీట్లు ఈడబ్ల్యూఎస్ కేటగిరీ మొత్తం 1,100 సీట్లు ఉంటాయి. వీటిలో 90 సీట్లు సైనికోద్యోగుల పిల్లలు, ఎన్‌సీసీ, స్పోర్ట్స్ కోటా తదితరాలకు పోను 1,010 సీట్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. రెండవ విడత కౌన్సెలింగ్‌లో మిగిలిన సీట్లను భర్తీ చేస్తారు. ట్రిపుల్‌ఐటీలో సీట్లుసాధించిన విద్యార్థులకు ఈనెల 14నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి.

రేషన్ పంపిణీ వేగవంతం

- ఐదు రోజుల్లోనే 75 శాతం మందికి అందిన సరుకులు
- ప్రభుత్వం ఇచ్చిన సమయం కంటే ముందుగానే ముగియనున్న ప్రక్రియ

ఒంగోలు కలెక్టరేట్, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో రేషన్ ప్రక్రియ వేగవంతంగా జరుగుతోంది. గతనెల నుంచి కూటమి ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా పంపిణీ ప్రక్రియను ప్రారంభించగా తొలినెలలో కొత్తగా ప్రారంభించడం వల్ల కొంత ఇబ్బందులు జరిగాయి. జూలై నెలలో ఆ పరిస్థితి లేకుండా వేగవంతంగా బియ్యం పంపిణీ జరుగుతోంది. జిల్లాలో 1,392 రేషన్ షాపుల పరిధిలో 6,61,187 మంది తెల్లరేషన్ కార్డుదారులు ఉన్నారు. ఇప్పటి వరకు సుమారు ఐదు లక్షల మంది రేషన్ తీసుకున్నారంటే సుమారు 75శాతం మంది తమ సరుకులను తీసుకున్నారు. గతవైసీపీ ప్రభుత్వం మొబైల్‌వాహనాల ద్వారా పంపిణీ చేయగా ఈ ప్రక్రియ 18 రోజులకుపైగా జరిగేది. అయితే ఆ విధానాన్ని ప్రభుత్వం రద్దు చేసి పాత పద్ధతిలోనే రేషన్ షాపుల ద్వారా పంపిణీకి శ్రీకారం చుట్టింది. ఈ పంపిణీ కూడా ఉదయం, సాయంత్రం సమయంలో రెండు పూటలా పంపిణీకి అవకాశం కల్పించడంతో కార్డుదారులు తమ పనులు ముగిసిన తర్వాత ఏదో ఒక సమయంలో ఆయా రేషన్‌షాపుల వద్దకు వెళ్లి తమ సరుకులు తీసుకుంటున్నారు. జిల్లాలో 38 మండలాలు ఉండగా దోర్నాల మండలంలో అత్యధికంగా 83.14శాతం మంది, కంభం మండలంలో 81,62 శాతం మంది కార్డుదారులు సరుకులను అందుకున్నారు. కనిగిరి నియోజకవర్గంలో సర్వర్ పనిచేయక వెలిగండ్ల, కనిగిరి, సీఎస్‌పురం మండలాల్లో 62.70శాతం నుంచి 63.19శాతం వరకు కార్డుదారులు సరుకులను తీసుకున్నారు. మిగిలిన అన్ని మండలాల్లో 65 శాతం నుంచి 70శాతం వరకు రేషన్ పంపిణీ జరిగిందంటే ఎంత వేగవంతంగా జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. ఇదిలా ఉండగా వృద్ధులు, దివ్యాంగుల కోసం గత నెల చివరి వారంలోనే వారి నివాసాల వద్దకు వెళ్లి పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అయితే బియ్యం పంపిణీ చేసే సమయంలో కొంత మంది వారి నివాసాల వద్ద లేకపోవడం తదితర కారణాలతో 19 శాతం మందికి సరుకులు అందని పరిస్థితి ఏర్పడింది. జిల్లాలో దివ్యాంగులు, 65 ఏళ్లపైబడిన వృద్ధులు 77,770 మంది ఉండగా 63,158 మందికి సరుకులు అందాయి. మరో 14వేల మంది మాత్రమే తమ సరుకులు తీసుకోవాల్సి ఉంది. వారికి కూడా సరుకులు ఇచ్చేందుకు పౌరసరఫరాల శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. మొత్తం మీద జిల్లాలో రేషన్ పంపిణీ ప్రక్రియ మరో రెండు, మూడు రోజుల్లో ముగిసే అవకాశం కనిపిస్తున్నది.



ఆధిపత్య పోరుతో అతలాకుతలం

» వర్గ విభేదాలతో బలవుతున్న కుటుంబాలు
» చిన్నాభిన్నమవుతున్న చిన్నారుల భవిత

పెద్ద దోర్నాల, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో ఆధిపత్య పోరుతో కుటుంబాలు అతలాకుతలమవుతున్నాయి. వర్గ విభేదాలతో పలువురు బలవుతుడగా, వారి పిల్లల భవిష్యత్ చిన్నాభిన్నమవుతున్నాయి. ఉన్న ఊరినీ, అయిన వారినీ విడిచి చెట్టుకొకరు, పుట్టకొకరు వెళ్లాలసిన దుస్థితి నెలకొంటుంది. ప్రధానంగా ఒకే సామాజిక వర్గం, దగ్గరి బంధువుల్లో ఆధిపత్య పోరును రాజకీయ హోదా కారణాలు రాజేసి హత్యల దాకా తీసుకు వెళుతున్నాయి. చైతన్య లోపం కారణంగా ప్రశాంత వాతావరణంలో అన్యోన్యంగా కలిసిమెలిసి ఉండే పల్లెల్లో నెత్తుటి ఏరులు పారుతున్నాయి. ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియని భయాందోళనలు వెంటాడుతున్నాయి. పుట్టిన గడ్డకు దూరంగా ఎక్కడో తలదాచుకుని పోలీసు స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరుగుతూ వళ్లు ఇళ్లు గుల్ల చేసుకుంటూ సంవత్సరాల పాటు ఇబ్బందులు పాలవుతున్నారు. ఆధునిక యుగంలోనూ సాంకేతికతను అందిపుచ్చుకుని ఎందరో యువత దేశాలు దాటి ఉద్యోగాలు చేస్తూ కన్నవారికి, ఉన్న ఊరికి పేరు తెస్తుంటే, పలు గ్రామాల్లో ఆధిపత్య పోరు కోసం ఆరాట పడుతున్నారు. కిరాతకంగా ఒకరినొకరు చంపుకుంటూ జీవితాలను రోడ్డుపాలు చేసుకుంటున్నారు.


హత్యకు గురైన బైరబోయిన వెంకటేశ్వర్లు

నల్లగుంట్లలో బంధువుల్లోనే తగాదాలు

మండలంలోని నల్లగుంట్ల గ్రామంలో శుక్రవారం జరిగిన ఉదంతం కూడా ఆధిపత్య పోరు కోసమే జరిగింది. ఆ గ్రామంలో మొదటి నుంచి బైరబోయిన వర్గం వారు గ్రామం పెద్దలుగా చెలాయించేవారు. మొద్దు వర్గం వారు ఒకే సామాజిక వర్గం, పైగా బంధువులు కూడాను. ఒకరినొకరు అన్యోన్యంగా ఆత్మీయంగా కలిసి ఉండేవారు. రాజకీయంగా కూడా వైసీపీకి చెందిన వారు. అయితే ఆ గ్రామంలో సర్పంచి ఎన్నికల సమయంలో అభ్యర్థి ఎంపికలో ఇరు వర్గాల మధ్య పోటీ నెలకొంది. ఆ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కలుగజేసుకుని ఇద్దరినీ రాజీ కుదిర్చినట్లయితే ఇంత దూరం వచ్చేది కాదని అధిక శాతం మంది అభిప్రాయం వ్యక్తం చేశారు. పట్టించుకోక పోవడంతో పట్టింపులకు పోయి ఇరు వర్గాల వారు అభ్యర్థులను ఎన్నికల బరిలో నిలిపారు. దీంతో బంధుత్వం కాస్తా దూరమయింది. చిన్న చిన్న తగాదాలు కూడా చోటు చేసుకున్నాయి. సర్పంచిగా మొద్దు వర్గానికి చెందిన మొద్దు వెంకటేశ్వర్లు భార్య నాగలక్ష్మి గెలిచారు. అక్కడ నుంచి ఇరు వర్గాల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనేలా పరిస్థితులు మారిపోయాయి. అప్పటికైనా స్పందించలేదని, వైసీపీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు ఇరు వర్గాలను రాజీ చేసే ప్రయత్నం చేయలేదని ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో సర్పంచి భర్త మొద్దు వెంకటేశ్వర్లు 2022 ఫిబ్రవరి 9న హత్యకు గురయ్యారు. ఆ హత్య కేసులో బైరబోయిన వెంకటేశ్వర్లు ప్రధాన నిందుతుడిగా ఉన్నారు. అప్పటి నుంచి గ్రామాన్ని వదిలి పల్నాడులో నివాసముంటున్నారు. మూడేళ్లు గడచినా పాత కక్షలతో జరిపిన దాడిలో బైరబోయిన వెంకటేశ్వర్లు మృతి చెందారు. ఆధిపత్య పోరుకు ఇద్దరు బలయ్యారు. ఇరు కుటుంబాలు అస్తవ్యస్తమయ్యాయి. వారి పిల్లల బంగారు భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. మరి కొన్ని గ్రామాల్లో ఇప్పుడిపుడే పురుడు పోసుకున్న రాజకీయ ఆధిపత్య పోరుకు సిద్ధ పడుతున్న వారికి ఇదో గుణపాఠంగా మారుతుందో లేదో చూడాలి మరి.

భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి వేడుకలు


ప్రత్యేక అలంకరణలో చెన్న కేశవస్వామి మూలవిరాట్


బోయలపల్లిలో మాట్లాడుతున్న టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు

మార్కాపురం వన్‌టౌన్, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : ఆషాడ మాసంలో వచ్చే తొలి ఏకాదశి పర్వదినాన్ని పట్టణంలో భక్తిశ్రద్ధలతో ఆదివారం నిర్వహించారు. ఈ ఏకదశి నుంచే పండుగలు మొదలవుతాయి. తొలి ఏకాదశిని షయన ఏకాదశిగా కూడా పిలుచుకుంటారు. ఈరోజు నుంచి 4 నెలల పాటు మహా విష్ణువు పాలకడలి మీద శయనిస్తారని పండితులు తెలిపారు. తొలిఏకాదశి సందర్భంగా మార్కాపురంలోని శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయంలో స్వామి మూలవిరాట్‌ను ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామిని దర్శించుకున్నారు. ఈవో గోలమారి శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. తొలి ఏకాదశిని ఇళ్ల వద్ద నిర్వహించుకున్నారు. పిండి వంటలు చేసి ఇరుగు పొరుగుకు పంచారు. చెన్నకేశవస్వామి ఆలయంలో భగవద్గీత గీత పారాయణం భక్తిశ్రద్ధలతో ఆదివారం నిర్వహించారు. లక్ష్మీ చెన్నకేశవ వికాస తరంగిణి ఆధ్వర్యంలో భగవద్గీతలోని 18 అధ్యాయాల పారాయణం మహిళలు నిర్వహించారు.

తర్లుపాడు : మండలంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తర్లుపాడులోని వేణుగోపాలస్వామి ఆలయంలో స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు రమణాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో ఈదులో చెన్నకేశవరెడ్డి, ఆలయ అనువంశిక ధర్మకర్త జె.విజయభాస్కర్ రావు, భక్తులు పాల్గొన్నారు.

కంభం : కంభం, అర్ధవీడు మండలాల్లో ఆదివారం తొలి ఏకాదశి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం ఉదయం 5.50 గంటల నుంచి మరుసటి రోజు సోమవారం ఉదయం 6గంటల వరకు హరే రామ..హరే కృష్ణ సంకీర్తన నిర్వహించారు. అర్ధవీడు మండలంలోని నాగులవరం కొండపై వెలిసిన వేంకటేశ్వరస్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పెద్దదోర్నాల : మండలంలో తొలి ఏకాదశి పర్వదిన వేడుకలను ఆదివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టాభి సీతారామస్వామి దేవాలయం, తిమ్మాపురం రామాలయం, ఐనముక్కల రామాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు మూర్తి, రామయ్య, కాకర్ల వెంకట ప్రసాద్ శ్రీ సీతా రాములను ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు వేకువ జామునే దేవాలయాలకు వెళ్లి స్వామి వారిని దర్శించుకుని సేవించారు.

ఘనంగా ఆత్మానంద అవధూత స్వామి ఆరాధనోత్సవాలు
ఎరిక్షన్‌బాబు ప్రత్యేక పూజలు

ఎర్రగొండపాలెం రూరల్ : తొలి ఏకాదశి సందర్భంగా మండలంలోని బోయలపల్లి గ్రామంలోని ఆత్మానంద అవధూత స్వామి ఆలయంలో 56వ ఆరాధోత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు పాల్గొన్నారు. స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభపై ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చేకూరి సుబ్బారావు, గ్రామ సర్పంచ్ పాలడుగు వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యుడు వేగినాటి సత్యమయ్య, నాయకులు వెంకట కోటయ్య, పట్టణ అధ్యక్షుడు పెరుమాళ్ల మల్లికార్జునరావు, ఎంసీహెచ్ మంత్రు నాయక్, కంచర్ల సత్యనారాయణ గౌడ్, వెంగళరెడ్డి, వేగినాటి శ్రీను, మహేష్ నాయుడు, శ్రీనివాసులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గిద్దలూరు టౌన్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్ కమిటీ సభ్యుడు, ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని 20వార్డులోని ఎస్టీ కాలనీలో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ అభివృద్ధి పనులు, పథకాలపై కరపత్రాలను పంపిణీ చేస్తూ వివరించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు కావడి గురయ్య, బద్రి బాషా, పట్టణపార్టీ అధ్యక్షుడు షానేషావలి, సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాలీశ్వరయ్య, కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.


పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

ఏకలవ్యుడికి నివాళి

ఏ వ్యక్తి అయినా రాణించాలంటే దానికి కృషి, పట్టుదల ఎంతో అవసరమని, దానికి నిదర్శనం ఏకలవ్యుడేనని, అందరికీ ఆదర్శమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు, ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎస్టీ కాలనీలో ఏకలవ్యుని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఏకలవ్యుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కొమరోలు : ఎమ్మెల్యే అశోక్‌రెడ్డితోనే అభివృద్ధి అని బాదినేనిపల్లి గ్రామ పంచాయతీ కోఆర్డినేటర్ ముత్తుముల యల్లారెడ్డి అన్నారు. మండలంలోని బాదినేనిపల్లి గ్రామ పంచాయతీలోని కృష్ణంపల్లి, లింగారెడ్డిపల్లి గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం అమ లు చేస్తున్న పథకాలు, అభివృద్ధి పనులను వివరించారు. కార్యక్రమంలో నాయకులు బద్రి లక్ష్మి రంగారెడ్డి, సారె వెంకట రమణ, గుడిమెళ్ల రామాంజనేయులు, రవి పాల్గొన్నారు.

పీ4లో 1,141 కుటుంబాల గుర్తింపు

రాచర్ల, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : మండలంలో 1,141 కుటుంబాలను పీ4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్టనర్‌షిప్) కుటుంబాలుగా గుర్తించామని ఎంపీడీవో ఎస్.వెంకటరామిరెడ్డి తెలిపారు. ఆకవీడు-1లో 9, ఆకవీడు-2లో 11, అనుములవీడులో 59, అనుములపల్లిలో 156, చిన్నగానిపల్లెలో 53, చోళ్లవీడులో 184, గుడిమెట్లలో 65, జేపీచెరువులో 97, రాచర్ల-1లో 178, రాచర్ల-2లో 77, సత్యవోలులో 39, సోమిదేవిపల్లెలో 112, యడవల్లిలో 101, అట్టడుగు వర్గాలకు చెందిన కుటుంబాలుగా గుర్తించామన్నారు. ప్రత్యేక సమావేశం నిర్వహించి సంపన్నుల సమాచారం సేకరించి వారి ద్వారా పీ4 కుటుంబాలకు ఆర్థిక చేయూతనిస్తారన్నారు.

సంప్రదాయబద్ధంగా చిన్నసరిగెత్

మార్కాపురం వన్‌టౌన్, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : మొహర్రం సందర్భంగా మార్కాపురం పట్టణంలో సంప్రదాయబద్ధంగా చిన్న సరిగెత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గొర్లగడ్డ పీర్లచావిడిలోని బాదుల్లా సాహెబ్ పీరు, తూర్పు వీధిలోని చిన్నబాదుల్లా సాహెబ్ పీరుకు చిన్న సరిగెత్ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీర్లను పూలగుమ్మటాలు, రంగురంగుల దీట్టీలు, వెండి గొడుగుల, నాగాభరణాలతో అలంకరించారు. పీర్లను ఎత్తుకుని గుండంలో నడిచారు. బారా ఇమామ్, రంగు హుస్సేనీ పీర్లకు కూడా చిన్న సరిగెత్ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు తీర్చుకుని, పప్పులు, బొరుగులు ఫాతెహాలుగా సమర్పించారు.


ఊరేగింపులో గొర్లగడ్డ పీర్లు

ఎర్రగొండపాలెం రూరల్ : మండలంలోని బోయలపల్లి గ్రామంలో మొహర్రం వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం ఉదయం నుంచి గ్రామ చుట్టుపక్కల భక్తులు పీర్ల చావిడ దగ్గరుకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. సాయత్రం పీర్లను గ్రామంలో ఊరేగించారు. కమిటి సభ్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కుటుంబ సభ్యులతో కలసి పీర్లను దర్శించుకున్నారు.

పెద్దదోర్నాల : చిలకచెర్ల, రామచంద్రకోటలో మొహర్రం ఘనంగా నిర్వహించారు. తిమ్మాపురంలో వేడుకల్లో భాగంగా పెద్ద సరిగెత్తు నిర్వహించారు. అగ్నిగుండం పేర్చి హోమాన్ని నిర్వహిస్తూ పీర్లకు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

పొదిలి : పట్టణంలో పీర్ల పండుగ పెద్ద సరగత్తును ఆదివారం ఘనంగా నిర్వహించారు. పడమటిపాలెం, తూర్పుపాలెం, షాదీఖాన చావిడి వద్ద నుండి మేళతాళాలతో పట్టణంలో ఊరేగించారు.

ప్రేమ జంట ఆత్మహత్య

» పెద్దలు పెళ్లికి అంగీకరించలేదని చెట్టుకు ఉరి
» స్వగ్రామం నంద్యాల జిల్లా మాధవరం

ప్యాపిలి, కొమరోలు, జూలై 6 (ఆంధ్రజ్యోతి): ప్రేమ వివాహానికి పెద్దలు ససేమిరా అనడంతో ప్రేమ జంట ఆత్మహత్యకు పాల్పడింది. కొమరోలు మండలం అక్కపల్లి గ్రామ శివారులో ఆదివారం తెల్లవారుజామున జరిగిందీ ఘటన. పోలీసులు తెలిపిన వివరాల మేరకు నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం మాధవరం గ్రామానికి చెందిన కంబగిరి రాముడు(24), భారతి(22) కూలి పనులకు వెళ్లే క్రమంలో పరిచయం ఏర్పడి ప్రేమకు దారి తీసింది. ఏడాదిగా వీరిద్దరూ ప్రేమించుకుంటున్నారు. అయితే భారతికి రెండేళ్ల క్రితం మండలంలోని అలేబాదు గ్రామానికి ఓ వ్యక్తితో వివాహమైంది. కుటుంబ కలహాలతో భర్తను వదిలేసి ఏడాదిగా పుట్టింట్లో ఉంటోంది. రాముడు అవివాహితుడు, లారీ క్లీనర్‌గా పనిచేస్తున్నారు. ఈ క్రమంలోనే వీరిమధ్య పరిచయమై ప్రేమకు దారి తీసింది. వీరి పెళ్లికి పెద్దలు అంగీకరించకపోవడంతో శుక్రవారం ఇరువురూ ఇళ్ల నుంచి వెళ్లిపోయారు. మోటార్ సైకిల్‌పై శనివారం ప్రకాశం జిల్లా కొమరోలు మండలం అక్కపల్లి గ్రామానికి చేరుకున్నారు. రేగలగడ్డ చెరువు సమీపంలో వేపచెట్టుకు ఉరేసుకొని మరణించారు. ఆత్మహత్యకు ముందు రాముడు వాట్సాప్‌లో తమ్ముడికి లోకేషన్ షేర్ చేసి సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. ఆదివారం తెల్లవారుజామున వీరి మృతదేహాలను పోలీసులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గిద్దలూరు వైద్యశాలకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు.

విద్యార్థులకు చేతి రాత పోటీలు

గిద్దలూరు, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకు ఇష్టం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు చేతి రాత పోటీల్లో పాల్గొన్నారు. దీక్షిత, జస్మిత, ప్రేమ్‌స్వరూప్ మొదటి 3 స్థానాలు సాధించగా యువప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ సభ్యులు భార్గవ్ విజేతలకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో గ్రంథపాలకురాలు ప్రసన్నకుమారి, అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రామిరెడ్డి, కార్యదర్శి ఫరూఖ్ పాల్గొన్నారు.

అదుపుతప్పి డివైడర్ పైకి ఎక్కిన కారు

కంభం, జూలై 6 (ఆంధ్రజ్యోతి): కంభం జాతీయ రహదారిపై వేగంగా వెళ్తున్న కారు అదుపుతప్పి డివైడర్ పైకి ఎక్కిన ఘటన ఆదివారం జరిగింది. వివరాల్లోకి వెళితే ఓ కుటుంబం పిడుగురాళ్ల నుంచి మహానందికి వెళ్తుండగా కంభం పట్టణంలోని జాతీయ రహదారిపై డివైడర్ వద్దకు రాగానే అయోమయానికి గురైన డ్రైవర్ కారును డివైడర్ పైకి ఎక్కించారు. దీంతో కారులోని బెలూన్లు తెరచుకోవడంతో స్వల్పగాయాలతో బయటపడ్డారు. రోడ్డు డిజైన్ లోపంతోనే గతంలో ఎన్నో ప్రమాదాలు జరిగాయని ప్రజలు అంటున్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి గాయాలు

రాచర్ల, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని అనుములవీడు రోడ్డులో శనివారం రాత్రి జరిగింది. మేడంవారిపల్లి గ్రామానికి చెందిన తాటిచెర్ల మహేష్ తన ఇద్దరు స్నేహితులు మోక్షగుండం అజయ్, కాకుల వెంకటేష్‌తో కలిసి తన ద్విచక్రవాహనంపై రాచర్లకు వెళుతుండగా అదే సమయంలో గుంటిపల్లి గ్రామానికి చెందిన చిక్కుడు నాగరాజు గిద్దలూరులో నివాసముంటూ పాలకవీడు గ్రామంలోని స్నేహితుడి కోసం వస్తుండగా అనుములవీడు వెళ్లే దారిలో వెలుగొండ ప్రాజెక్టు పైపులైన్ సమీపంలో వీరి వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో తాటిచెర్ల మహేష్‌కు కుడి కాలు, చిక్కుడు నాగరాజుకు ఎడమకాలు విరిగాయి. 108 సిబ్బంది గాయపడిన ఇద్దరినీ గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి అనంతరం వారిని నరసరావుపేట వైద్యశాలకు తరలించారు.

డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలు

రాచర్ల, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడితే మూల్యం చెల్లించుకోవాల్సిందేనని ఎస్సై పీ కోటేశ్వరరావు అన్నారు. పోలీస్ స్టేషన్ సమీపంలో ఆదివారం ఆయన వాహనాలు, డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలను చేశారు. తాగి వాహనాలను నడుపుతూ పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు చెప్పారు. ఈ తనిఖీల్లో ఏఎస్ఐ ఆదిశేషయ్య, పోలీసులు, హోంగార్డులు పాల్గొన్నారు.

యువకుడి ప్రాణాలు రక్షించిన ఖాకీలు

మార్కాపురం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): ఖాకీలు అంటే కర్కశత్వమే కాదు.. ఆపదలో ఆదుకునే మానవత్వం కూడా ఉంటుందని నిరూపించారు మార్కాపురంలోని పోలీసు, అగ్నిమాపకశాఖ ఉద్యోగులు. ప్రమాదంలో గాయపడిన ఓ యువకుడికి సకాలంలో వైద్యం అందడంతో ప్రాణాపాయం తప్పిన ఘటన ఆదివారం మార్కాపురంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. 10వ వార్డుకు చెందిన ఎం.వీరనారాయణ అనే యువకుడు వ్యక్తిగత పనిమీద మోటార్ సైకిల్‌పై పూల సుబ్బయ్య కాలనీవైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో స్టేట్ బ్యాంకు ఎదురుగాఉన్న పెట్రోల్ బంకు సమీపానికి వచ్చేసరికి వాహనం అదుపుతప్పింది. దీంతో వీరనారాయణ కిందపడ్డాడు. ఎడమ చెవికి తీవ్ర గాయమైంది. వెంటనే అప్రమత్తమైన ఫైర్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ఫైర్‌మాన్ చిరంజీవి యువకున్ని పక్కకు తీశారు. రక్తం కారకుండా గుడ్డ చుట్టారు. విషయం తెలుసుకున్న టౌన్ ఎస్సై వెంటనే అక్కడకు వెళ్లి 108 రాక ఆలస్యమవుతుందని పోలీసు జీపులోనే వీరనారాయణను వైద్యశాలకు తరలించాడు. వైద్య సేవలందించి ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. క్షతగాత్రునికి సకాలంలో వైద్యం అందేలా చొరవచూపిన ఎస్సై సైదుబాబు, ఫైర్ సిబ్బంది చిరంజీవిల చొరవను పలువురు కొనియాడారు.

మొక్కులు చెల్లించుకున్న భక్తులు

కంభం, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : కంభంలో వెలసిన సర్వమతాల ఆరాధ్య దైవం కోట సత్యమాంబదేవి ఆలయానికి ఆదివారం భక్తులు తరలివచ్చారు. అమ్మ వారికి ప్రతి ఆదివారం బోనాలు సమర్పిస్తారు. దానికితోడు ఏకాదశి కావడంతో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

సమస్యలను పరిష్కరించుకోవాలి

రాచర్ల, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : పాఠశాలల్లో విద్యార్థుల వసతులకు సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలని ఎంఈవోలు షేక్ మొయినుద్దీన్, గిరిధర్‌శర్మ అన్నారు. రాచర్ల పేట ఎంపీపీ పాఠశాలలో ఆర్వో ప్లాంట్ మరమ్మతులకు గురైందని, విద్యార్థులకు తాగు నీటికి ఇబ్బంది ఏర్పడిందని పాఠశాల సిబ్బంది వారి దృష్టికి తీసుకురాగా స్పందించిన వారు వెంటనే పాఠశాల సిబ్బందితో మాట్లాడి ఆర్వో ప్లాంట్ మరమ్మతులు చేయించారు.

శ్యాంప్రసాద్ ముఖర్జీకి నివాళి

మార్కాపురం వన్‌టౌన్, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతిని స్థానిక బీజేపీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పీవీ కృష్ణారావు, ప్రవీణ్, సరోజిని, లక్ష్మీదేవి, షబానా, చంద్రశేఖర్, సతీష్, రమేష్ పాల్గొన్నారు.

కంభం : బీజేపీ కార్యాలయంలో జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాయకులు పల్లెం శ్రీను ముఖర్జీ సేవలను కొనియాడారు. పార్టీ జిల్లా ఓబీసీ కన్వీనర్ ఎస్.వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి ఎస్.శ్రీనివాసకుమార్, మండల ఓబీసీ అధ్యక్షుడు శివనాగేంద్ర, కోశాధికారి బాలసుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్.చెన్నకేశవులు పాల్గొన్నారు.

రాచర్ల : మండలంలోని అనుములపల్లి జంక్షన్ సమీపంలోగల మంజునాథ ఆయుర్వేదిక్ ప్రైవేట వైద్యశాలలో ఆయుర్వేదిక్ వైద్య నిపుణులు డాక్టర్ నగేష్ ఆకుల ఆధ్వర్యంలో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి.

జగ్జీవన్‌రామ్‌కు నివాళి

కంభం, జూలై 6 (ఆంధ్రజ్యోతి): భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పానుగంటి శాలెంరాజు జయరాజ్, రాజు, పాల్గొన్నారు.

పొదిలి : జగ్జీవన్‌రామ్ వర్ధంతిని వేల్పుల సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏబీఎం పాఠశాల ఆవరణలో ఉన్న జగజ్జీవన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య

దొనకొండ, జూలై 6(ఆంధ్రజ్యోతి): ఉరి వేసుకొని మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం మండలంలోని వెంకటాపురంలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ త్యాగరాజు తెలిపిన వివరాల మేరకు.. పడమటి వెంకటాపురంకు చెందిన జల్లి వెంగలమ్మ(36)కు 19 సంవత్సరాల క్రితం మండలంలోని తెల్లబాడు గ్రామానికి చెందిన మరియదాసుతో వివాహమైంది. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. భార్యాభర్తల మధ్య మనస్పర్థల కారణంగా 15 సంవత్సరాల నుంచి విడిగా ఉంటున్నారు.

వెంగలమ్మ వెంకటాపురం గ్రామంలో కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తుంది. అదేగ్రామంలో జగనన్న కాలనీలో ఇల్లు నిర్మించుకుంది. శనివారం ఉదయం 10 గంటలకు వెంగలమ్మ జగనన్న కాలనీలోని తన ఇంటి వద్దకు వెళ్లి వస్తానని తల్లిదండ్రులకు చెప్పి వెళ్లింది. రాత్రి వరకు తిరిగి రాకపోవటంతో తండ్రి చెన్నయ్య, బంధువులు జగనన్న కాలనీలోని వెంగలమ్మ ఇంటి వద్దకు వెళ్లి చూడగా ఇంట్లో శ్లాబ్‌కు చెందిన ఇనుపరాడ్‌కు చీరతో ఉరి వేసుకొని మృతిచెంది ఉండటంతో పోలీసులకు సమాచారం అందించారు.

ఎస్‌ఐ త్యాగరాజు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. తండ్రి అంబటి చెన్నయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

శ్యాంప్రసాద్ ముఖర్జీకి నివాళి

పామూరు, జూలై 6 (ఆంధ్రజ్యోతి): దేశ ఐక్యత కోసం పాటుపడిన మహనీయుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ అని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కేవీ రమణయ్య అన్నారు. శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక బీజేపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జె.చినసుబ్బయ్య, పి.శ్రీనివాసులు, బి.మజ రత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

» ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి



పీసీపల్లిలో సంక్షేమ పథకాల గురించి మహిళలకు వివరిస్తున్న ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

పీసీపల్లి, జూలై 6(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూనే గత ప్రభుత్వం కంటే రెట్టింపుగా అర్హులైన ప్రతిఒక్కరికీ కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఆదివారం పీసీపల్లిలో ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు.

ఈసందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాయమాటలతో ఐదేళ్లు కాలం వెళ్లదీసిందన్నారు. గత ప్రభుత్వంలో పీసీపల్లి ప్రధాన రోడ్డు అడుగుకో గుంత మూరకో గొయ్యిలా ఉందన్నారు. తాను ఎమ్మెల్యే అయిన తరువాత రూ.3 కోట్లతో సీసీరోడ్లు వేయించినట్టు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. పేదలందరికీ ఆర్థిక భరోసా కల్పించేందుకు పీ4ను తీసుకొచ్చారని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు వేమూరి రామయ్య, యారవ శ్రీను, సుబ్బారావు, శివరామయ్య, ఎబినేజరు, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

పార్టీశ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలి

పీసీపల్లి, జూలై 6(ఆంధ్రజ్యోతి): కార్యకర్తలు కలిసికట్టుగా టీడీపీ పటిష్ఠతకు కృషిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. ఆదివారం పీసీపల్లిలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఎన్నో పథకాలు అర్హులైన వారికి అందుతున్నప్పటికీ అవి ప్రజలకు తెలియడంలేదని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. గ్రూపులు కట్టి పార్టీకి నష్టం చేకూర్చాలని చూస్తే వారు ఎంతటివారైనా ఉపేక్షించేదిలేదన్నారు. అటువంటివారిపై పార్టీపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు వేమూరి రామయ్య, యారవ శ్రీను, పెద్దన్న, పువ్వాడి నాగరాజు, గోగాడ రత్నయ్య, పోలం లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

సాగర్ కాలువల ఆధునికీకరణ

» మైనర్‌ల్లో చిల్లచెట్లు తొలగింపు

ముండ్లమూరు, జూలై 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని మోదేపల్లి మేజరు పరిధిలో మైనర్ కాలువల ఆధునికీకరణ పనులు చేపట్టారు. గత వైసీపీ ప్రభుత్వంలో కాలువల మరమ్మతులు పట్టించుకోకపోవటంతో దట్టంగా చిల్ల చెట్లు పెరిగి పోయి చిట్ట అడవులను తలపించాయి. దీంతో ఆయకట్టు పరిధిలోని చివరి భూములకు నీరు చేరటం గగనమై పోయింది. కూటమి ప్రభుత్వం కాలువల మరమ్మతులకు నిధులు విడుదల చేసింది. ఆ నిధులతో నీటి సంఘాల అధ్యక్షులు మైనర్ కాలువల ఆధునికీకరణ పనులు చేపట్టారు.



చిల్లచెట్లు తొలగించిన తరువాత వేములబండ మైనర్ కాలువ



చిల్లచెట్లతో మూసుకుపోయిన వేములబండ మైనర్ కాలువ

మోదేపల్లి మేజరు పరిధిలోని మైనర్ కాలువలైన వేములబండకు రూ.1.80 లక్షలు, వేముల - 2కు రూ.1.30 లక్షలు, మక్కెనవారిపాలెంకు రూ.1.50 లక్షలు, మారెళ్ళకు రూ.1.80 లక్షలు, తూర్పుకంభంపాడు కు రూ.2.10 లక్షలు, పోలవరం- 1కు రూ.2.40 లక్షలు, పోలవరం- 2కు రూ.2.10 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో ముమ్మరంగా కాలువల్లో అల్లుకు పోయిన చిల్ల చెట్ల తొలగించి పూడి పోయిన మట్టిని ఎక్స్‌కవేటర్ ద్వారా తొలగించారు. దీంతో చివరి భూములకు నీరు అందుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

చివరి భూములకు నీరు అందించాలన్న లక్ష్యంతో పనులు

- కంచుమాటి శ్రీనివాసరావు, డీసీ చైర్మన్, మోదేపల్లి మేజరు



మోదేపల్లి మేజరు పరిధిలో మైనర్ కాలువలు అధ్వాన స్థితికి చేరాయి. కొన్ని సంవత్సరాల నుంచి మరమ్మతులకు నోచుకోక పోవటంతో చిల్ల చెట్లు పెరిగిపోయి చిట్టడవిని తలపించాయి. కాలువలు ఉన్నాయనేది కూడా గుర్తు పట్టలేక పోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సాగర్ కాలువలను ఆధునీకరించి చివరి భూములకు నీరు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి రామానాయుడు దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించారు. దీంతో పనులు చేపట్టాం.

అన్నివర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

» మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు



దర్శి: లంకోజనపల్లిలో కరపత్రాలను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పాపారావు, పాల్గొన్న టీడీపీ నాయకులు

దర్శి, జూలై 6(ఆంధ్రజ్యోతి): అన్నివర్గాల ప్రజల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు పేర్కొన్నారు. మండలంలోని లంకోజనపల్లిలో ఆదివారం సాయంత్రం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పాపారావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కుంటుపడిపోయిందన్నారు. వైసీపీ పాలకుల అవినీతి అక్రమాలు, కక్షసాధింపు వైఖరితో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రజలు సంపూర్ణ మద్దతు అందించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మారెళ్ళ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ ఫణిదపు వెంకటరామయ్య, దర్శి డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కె.వెలిగొండారెడ్డి, రూపినేని రామారావు, నానబాల అంకయ్య, యాదగిరి వాసు, బేళ్ల శ్రీనివాసులు, జి.మార్కు తదితరులు పాల్గొన్నారు.


పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ముండ్లమూరు, జూలై 6(ఆంధ్రజ్యోతి): బడుగు, బలహీనవర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ మండల అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం మండలంలోని మారెళ్ళ గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని లబ్ధిదారుల ఇళ్ళకు వెళ్ళి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరు అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పేదలకు ఇచ్చిన వాగ్దానాలను నిర్లక్ష్యం చేయకుండా అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ - 6 పథకాల్లో భాగంగా ఇప్పటికే 80 శాతం అమలుచేసినట్టు చెప్పారు. ప్రధానంగా గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, మురుగు కాలువలు నిర్మించినట్టు చెప్పారు. కార్యక్రమంలో సుంకర రాఘవరెడ్డి, పాలపర్తి సుబ్బారావు, కోనంకి శ్రీను, గాలం శ్రీనివాసరావు, పాశం వెంకటేశ్వరరావు, బుర్రి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కురిచేడు: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం ఆదివారం కురిచేడు మండలం ఆవులమంద, కొత్తూరు గ్రామాలలో అట్టహాసంగా జరిగింది. ఆవులమంద మాజీ నీటి సంఘం అధ్యక్షులు గొట్టిపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం జరిగింది. రెండు గ్రామాలలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాలన జరిగిన సంవత్సరంలో ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయో వివరించారు. మున్ముందు ప్రజలకు అవసరమైన అనేక పథకాలు ప్రజల చేరువ కానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గొట్టిపాటి వెంకటేశ్వర్లు, జి.రామయ్య, నక్కా కోటివీరయ్య, సర్పంచ్ భూమనపల్లి వెంకటేశ్వర్లు, రవీంద్ర, జంగాల యల్లమంద తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మొహర్రం వేడుకలు

పామూరు, జూలై 6: పామూరు పట్టణంలో ఆదివారం మొహర్రం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్దపీర్ల సరగత్తులను భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. స్థానిక పాత బస్టాండ్‌లోగల సర్కార్ పీర్ల చావిడికు సంబంధించిన పీర్లను ఆకులవీధిలో గల శ్రీహజరత్ మహబూబ్ సుభాని స్వామి వార్ల దర్గా వద్ద ఉప్పలపాటి, కటకం వంశస్థులకు చెందిన పీర్లను ముస్తాబు చేసి తప్పెట్లు మేళతాళాలతో ప్రత్యేకంగా ప్రార్థనలు చేసి ఊరేగింపుగా తీసుకొచ్చి చావిడిలో నిలబెట్టారు. అనంతరం సోమవారం తెల్లవారుజామున చావిడికి ఎదురుగా కాలుతున్న అగ్నిగుండంలో పీర్లను చేతపట్టుకొన్న భక్తులు నిప్పుల గుండంలో పలుమార్లు దూకుతూ తమ భక్తిని చాటుకున్నారు. తదనంతరం అగ్నిగుండంలో దూకిన పీర్లను, పీర్ల గుమ్మటాన్ని అక్కడి నుంచి మేళ తాళాలు, తప్పెట్లతో గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవంలో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద గోపాలపురం పీర్లతో పామూరుకు చెందిన పీర్లు సలాములు అందుకొని వీడ్కోలు పలికాయి. గ్రామోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ ఎం.భీమానాయక్ ఆధ్వర్యంలో ఎస్‌ఐ టి.కిశోర్‌కుమార్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



పీర్లను ఊరేగిస్తున్న భక్తులు



పీర్లను పట్టుకొని అగ్నిగుండంలో నడుస్తున్న యువకులు

కనిగిరి: కనిగిరిలో మొహర్రం వేడుకలను ఆదివారం వైభవంగా నిర్వహించారు.శంఖవరం గ్రామ బారాయిమాం పీరు, ఒంగోలు బస్టాండు వద్ద ఉన్న అక్బర్‌హుస్సేన్ పీర్లు పామూరు బస్టాండు సెంటరులో సలాంలు అందుకున్నాయి. ఒంగోలు బస్టాండు నుంచి పీర్ల చావిడి వరకు, శంఖవరం నుంచి పామూరు బస్టాండు వరకు పోలీసులు బందోబస్తు నిర్వహించారు. పోలీసులు డ్రోన్ కెమెరా, వీడియో కెమారాలతో ఊరేగింపును చిత్రీకరించారు.

కురిచేడు: మొహర్రం వేడుకలను ఆదివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. గత మూడురోజుల నుంచి పీర్లను గ్రామాలలో ఊరేగిస్తున్నారు. పాత పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న పీర్ల చావిడిలో మొహర్రం పండుగ సందర్భంగా ఆదివారం అన్నదానం ఏర్పాటుచేశారు. కల్లూరు, పడమర నాయుడుపాలెం గ్రామాలలోనూ మొహర్రం పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో తొలిఏకాదశి పూజలు

పామూరు, జూలై 6(ఆంధ్రజ్యోతి): తొలి ఏకాదశి వేడుకలను ఆదివారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. స్థానిక సత్యదేవుని దేవస్థానంలో నిర్వహించిన సామూహిక వత్రాల పూజా కార్యక్రమాల్లో పలువురు దంపతులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డీవీ మనోహర్ దంపతులు, ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ దరిశి రాము దంపతులు, డాక్టర్ గద్దె ఏడుకొండలు దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

కురిచేడు: తొలి ఏకాదశి పర్వదిన వేడుకలు ఆదివారం మండలంలో వైభవంగా జరిగాయి. స్థానిక జ్ఞాన ప్రసూనాంబ సమేత కాళహస్తీశ్వర ఆలయంలో అర్చకులు కురిచేటి సుబ్బారావు ఆధ్వర్యంలో ఏకాదశ రుద్రాభిషేకం, పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమ పూజ నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

ముండ్లమూరు: తొలి ఏకాదశిని పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని ప్రసిద్ధిగాంచిన వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. పులిపాడు, పసుపుగల్లు, పెదఉల్లగల్లు, ముండ్లమూరు, ఈదర, మారెళ్ళ గ్రామాల్లో ఉన్న ఊర్లేశ్వర స్వామి, కాశీ అన్నపూర్ణాదేవి, చెన్నమల్లేశ్వరస్వామి, రాజరాజేశ్వరిదేవి, మొల్లమాంబ మల్లికార్జున స్వామి దేవాలయాలకు వెళ్ళి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా దేవతా మూర్తులకు ప్రత్యేక అలంకరణ చేశారు.

పోలేరమ్మకు ప్రత్యేక పూజలు

ముండ్లమూరు, జూలై 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని పూరిమెట్లలో ఇటీవల నూతనంగా నిర్మించిన గ్రామ దేవత పోలేరమ్మ అమ్మవారి కొలుపులు ఆదివారం వైభవంగా నిర్వహించారు. భక్తులు ఇళ్ళ వద్ద పొంగళ్ళు పెట్టి నైవేద్యాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. పూరిమెట్లతో పాటు ఈదర, భీమవరం, ఉమామహేశ్వర అగ్రహారం, సుంకరవారిపాలెం, మారెళ్ళ, పసుపుగల్లు, పెదఉల్లగల్లుతో పాటు పలుప్రాంతాలకు చెందిన భక్తులు హాజరయ్యారు. పోలేరమ్మ అమ్మవారిని సాయంత్రం గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.

వృత్తినే దైవంగా భావించిన బసవయ్య



ఉద్యోగ విరమణ చేసిన చీదెళ్ళ బసవయ్య, ఆదిశేషారత్నం దంపతులను సన్మానం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పాపారావు, శిద్దా సుదీర్ తదితరులు

దర్శి, జూలై 6(ఆంధ్రజ్యోతి): వృత్తినే దైవంగా భావించి 39 సంవత్సరాలు ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయుడిగా చీదెళ్ళ బసవయ్య తన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహించారని మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, ప్రముఖ పారిశ్రామిక వేత్త శిద్దా సుదీర్‌లు ప్రశంసించారు. గతనెల 30న దర్శి ఎన్‌ఎస్‌పీ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూ ఆయన ఉద్యోగ విరమణ చేసిన విషయం తెలిసిందే. ఈసందర్భంగా ఆదివారం కుటుంబసభ్యులు, బంధువులు, ఉపాధ్యాయులు బసవయ్య ఆదిశేషారత్నం దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కోటా హనుమంతరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ సూరె చిన్నసుబ్బారావు, మాజీ ఎంపీపీ పూసల సంజీవయ్య, ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొగ్గవరపు సుబ్బారావు, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వాకా జనార్దన్‌రెడ్డి, ఎంఈవోలు కె.రఘురామయ్య, పి.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపంపిణీని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

దొనకొండ, జూలై 6(ఆంధ్రజ్యోతి): నగదు బదిలీ పేరుతో ప్రజాపంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేసే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు పేర్కొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు కుందుర్తి అనీల్ అధ్యక్షతన ఆదివారం దొనకొండలో జరిగిన ప్రజా సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. నగదు బదిలీ పథకంతో చౌక ధరల దుకాణాలు తొలగిస్తే నిత్యావసర వస్తువులు బ్లాక్ మార్కెట్‌కు తరలిపోయి ప్రజలు కొనలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. సమావేశంలో సీఐటీయూ మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య, ఎం.అంజిబాబు, మేళం సంతోష్, శ్రీనివాసరావు, వెంకటయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

పామూరు, జూలై 6(ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకులు పి.రమేష్, సయ్యద్ హనీఫ్ పిలుపునిచ్చారు. సమ్మె విజయవంతం చేయాలని కోరుతు జిల్లా ప్రచార జీపు జాతా ఆదివారం పామూరుకు చేరుకొంది. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 9న జరగనున్న సమ్మెలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కె.మాల్యాద్రి, సీహెచ్ వెంకటేశ్వర్లు, కాలేషా, బుజ్జి, అల్లీబా, పిచ్చిరెడ్డి, కె.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి: ఈనెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం.రమేష్ అన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో జరుగుతున్న జీపుజాతా ఆదివారం కనిగిరి పట్టణానికి చేరుకుంది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతన చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాల్యాద్రి, పీసీ కేశవరావు, మాలకొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

దర్శి: కేంద్రప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ఉద్యోగ, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 9న నిర్వహిస్తున్న సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం.రమేష్ కోరారు. సమ్మెను విజయవంతం చేసే కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న జీపు యాత్ర ఆదివారం దర్శికి చేరింది.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను తుంగలో త్రొక్కి బీజేపీ ప్రభుత్వం ప్రైవేట్ పారిశ్రామికవేత్తలకు మేలుచేసే విధంగా వ్యవహరిస్తుందన్నారు. కార్యక్రమంలో సీపీఎం నియోజకవర్గ కార్యదర్శి టి.రంగా రావు, కాలేబాషా, యు.నారాయణ, గోగు వెంకయ్య, ఆదినారాయణ, మాల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రాంకు నివాళి

పామూరు, జూలై 6(ఆంధ్రజ్యోతి): దేశానికి విశేష సేవలందించిన సామాజిక సంఘసంస్కర్త మాజీ ఉపప్రధాని జగ్జీవన్‌రాం అని టీడీపీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ అమీర్‌బాబు కొనియాడారు. జగ్జీవన్ వర్ధంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద ఆయన విగ్రహానికి ఆదివారం కూటమి శ్రేణులు పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉప్పలపాటి హరిబాబు, డోలా శేషు, ఎన్.నాగేంద్రచారి, షేక్ గౌస్‌బాషా, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కేవీ రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

నారాయణస్వామికి ప్రత్యేక పూజలు

సీఎస్‌పురం(పామూరు), జూలై 6(ఆంధ్రజ్యోతి): సీఎస్‌పురం మండలం కోవిలంపాడు పంచాయతీ మిట్టపాలెంలోగల శ్రీనారాయణస్వామి దేవస్థానంలో భక్తులు ఆదివారం ఘనంగా పూజలు నిర్వహించారు. తొలి ఏకాదశి పండుగ కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా దేవస్థాన గాలి గోపురం వద్ద నుంచి మేళతాళాలతో మహా నైవేద్యాన్ని ఆలయ ప్రదక్షిణలు చేసి స్వామివారికి సమర్పించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థాన అధ్యక్షుడు కొమ్మినేని చినఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

స్కీం వర్కర్లకు ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలి

కురిచేడు, జూలై 6(ఆంధ్రజ్యోతి): స్కీం వర్కర్లు అయిన ఆశా, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం, వీవోఏలకు ప్రభుత్వ పథకాలు అందించాలని డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు కేవీ పిచ్చయ్య డిమాండ్ చేశారు. ఆదివారం కురిచేడులో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పిచ్చయ్య ఈనెల 9న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్త సమ్మె చేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎం.రమేష్, రూబెన్, ఉప్పు నారాయణ, పజీకుమార్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

బాపట్ల జిల్లా వార్తలు
5
సోమవారం 7 జూలై 2025


భక్తిశ్రద్ధలతో తొలిఏకాదశి

v కోటప్పకొండలో భక్తుల కోలాహలం v ఘనంగా స్వామివార్లకు అభిషేకాలు.. పూజలు

బాపట్ల, వేమూరు, జూలై 6 (ఆంధ్రజ్యోతి): తొలి ఏకాదశి పర్వదిన వేడుకలు ఆదివారం జిల్లావ్యాప్తంగా అత్యంత వైభవంగా జరిగాయి. పండుగను పురస్కరించుకుని వివిధ ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ప్రత్యేక పూజలు చేసిన భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు స్వామివార్లకు వివిధ రకాల అభిషేకాలు చేశారు. బాపట్లలో చారిత్రక ప్రసిద్దిగాంచిన శ్రీమత్సుందరవల్లీ రాజ్యలక్ష్మీ సమేత క్షీరభావన్నారాయణస్వామి దేవాలయం తొలిఏకాదశి పూజలు ఘనంగా జరిగాయి. పిట్టలవానిపాలెం మండలం చందోలులో వేంచేసియున్న శ్రీబగళాముఖి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారికి మహిళా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేమూరు మండలం జంపని చెన్నకేశవ రామేశ్వర ఆలయాల్లో ఆలయ ఉత్సవం నిర్వహించారు. తొలిఏకాదశి సందర్భంగా శైవక్షేత్రం కోటప్పకొండ శ్రీత్రికోటేశ్వరస్వామి సన్నిధిలో ఆదివారం భక్తుల కోలాహలం నెలకొంది. త్రికోటేశ్వరునికి పంచామృతాలు, విశేష ద్రవ్యాలతో రుద్రాభిషేకం వైభవంగా నిర్వహించారు.


వేమూరు మండలం జంపని చెన్నకేశవాలయంలో మహా హారతి సమర్పిస్తున్న అర్చకులు

కోటప్పకొండలో...



● పాలాభిషేకం


● పసుపుతో..


● కుంకుమతో..


● విభూదితో..


● స్వామికి ప్రత్యేక అలంకారం


నిండు కుండలా శ్రీశైలం జలాశయం

కృష్ణమ్మ పరవళ్లు

● రెండు రోజుల్లో నిండనున్న శ్రీశైలం
● సాగర్‌కు 56,674, శ్రీశైలానికి 1.34 లక్షల క్యూసెక్కులు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

నదీ పరివాహక ఎగువ రాష్ట్రాల్లో వర్షాలతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. ఎగువ ప్రాజెక్టుల గేట్లను ఎత్తి దిగువనకు భారీగా నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో శ్రీశైలం జలాశయం దిశగా వరద పోటెత్తుతోంది. డ్యాంకు 1.34 లక్షల క్యూసెక్కుల ప్రవాహంతో జలకళ సంతరించుకుంది. రెండు రోజుల్లో శ్రీశైలం గేట్లు తెరిచి నీటిని విడుదల చేసేందుకు జలవనరుల శాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే నీటి మట్టం 879 అడుగులకు చేరింది. విద్యుత్ ఉత్పత్తి ద్వారా నాగార్జున సాగర్ జలాశయానికి 67,399 క్యూసెక్కులు విడు దల చేస్తున్నారు. సాగర్‌కు ఆదివారం 56,674 క్యూసెక్కుల వరద ప్రవాహం ఉంది. సాగర్‌లో నీటి నిల్వ గంటగంటకు గణనీయంగా పెరుగుతోంది. వారం రోజుల్లో సాగర్ నీటి మట్టం 13 అడుగుల మేర పెరిగింది. సాగర్ పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.05 టీఎంసీలు కాగా ప్రస్తుతం 162 టీఎంసీలకు చేరింది. దీంతో సాగర్ కుడి కాల్వ ఆయకట్టులో పంటల సాగుకు అన్నదాతలు సమా యత్తమవుతున్నారు.

ఇంజనీరింగ్ ప్రవేశాలకు నోటిఫికేషన్

● నేటి నుంచి ఫీజు చెల్లింపు, రిజిస్ట్రేషన్లు
● 13 నుంచి 18 వరకు వెబ్ కౌన్సెలింగ్

గుంటూరు(విద్య), జూలై 6 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ కళాశాలలు, ప్రభుత్వ యూనివర్సిటీల్లో ఇంజనీరింగ్ కోర్సుల ప్రవేశం కోసం సాంకేతిక విద్యాశాఖ ఆదివారం నోటిఫికేషన్ జారీ చేసింది. విద్యార్థులు 7 నుంచి 16వ తేదీ వరకు రిజిస్ట్రేషన్లు చేసుకుని కౌన్సెలింగ్ కోసం ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఈ నెల 17 వరకు విద్యార్థులు అప్లోడ్ చేసిన సర్టిఫికెట్లు ఆన్‌లైన్లో పరిశీలన జరగనున్నది. 13 నుంచి 18వ తేదీ వరకు వెబ్ కౌన్సెలింగ్‌లో ఆప్షన్ ఇచ్చుకునే అవకాశం ఇచ్చారు. వెబ్ ఆప్షన్లు మార్చుకునే అవకాశాన్ని ఈ నెల 19వ తేదీకి కేటాయించారు. విద్యార్థులకు ఈ నెల 22న సీట్లు కేటాయిస్తారు. అనంతరం వారు 23న తమకు సీట్లు వచ్చిన కళాశాలల్లో రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని నోటిఫికేషన్లో అధికారులు స్పష్టం చేశారు.

ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఇది పరిస్థితి

ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి ఈ ఏడాది ఏపీఈఏపీ సెట్‌కు 33,063 మంది విద్యార్థులు హాజరయ్యారు. గత నెల 8న విడుద లైన ఫలితాల్లో 23,536 మంది అర్హత సాధించారు. సాం కేతిక విద్యాశాఖ విడుదల చేసిన జాబితాలో ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని రెండు ప్రభుత్వ యూనివర్సిటీలు (ఏఎన్‌యూ, జేఎన్టీ యూ నరసరావుపేట), 34 ఇంజనీరింగ్ కళాశాలల్లో 32,240 సీట్లు అందుబాటులో ఉన్నాయి. అంటే దాదాపు 6,700 సీట్లు అదనంగా ఉన్నట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా కళాశాల లో పూర్తిస్థాయిలో సీట్లు భర్తీ అవుతాయా లేదా అని వేచి చూడాలి.

మత్తుతో యువత నిర్వీర్యం

● మార్పు తెచ్చేందుకు కార్యక్రమాలు
● గంజాయి అక్రమ రవాణాను పూర్తిగా అరికడతాం
● అవగాహన సదస్సులో ఈగల్ వింగ్ హెడ్, ఐజీ ఆకే రవికృష్ణ


ప్రసంగిస్తున్న ఈగల్ వింగ్ హెడ్ ఐజీ ఆకే రవికృష్ణ

గుంటూరు(తూర్పు), జూలై 6 (ఆంధ్రజ్యోతి): నల్లమందు, గంజాయి, కొకైన్, హెరాయిన్ వంటి మత్తు పదార్థాలకు యువత బానిసలవుతు న్నారని ఈగల్ వింగ్ హెడ్, ఐజీ ఆకే రవికృష్ణ తెలిపారు. 'డ్రగ్స్ నివారణ- యువతకు అవగాహన' అనే అంశం పై స్థానిక బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఆడిటోరియంలో ఆదివారం జరిగిన సదస్సులో ఆయన ప్రసంగించారు. మత్తులోనే ఎక్కువ నేరాలు జరుగుతున్నాయన్నారు. ఉన్నత విద్యను అభ్యసించే వారు కూడా మత్తుకు బానిసలుగా మారడం దురదృష్టకర మ న్నారు. నిషేధిత మత్తు పదార్థాలను, మాదక ద్రవ్యాలను విని యోగించినా, రవాణా చేసినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చ రించారు. మాదక ద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. రెడ్‌క్రాస్ రాష్ట్ర కోశాధికారి రామచంద్రరాజు మాట్లాడుతూ ఈగల్ వింగ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రంలో అన్ని విద్యా సంస్థల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థల డైరెక్టర్ మట్టుపల్లి మోహన్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మత్తుకు బానిస అవుతున్న వారిలో పురుషుల కన్నా మహిళలు అధికంగా ఉండటం దురదృష్టకరమన్నారు. పిల్లల ప్రవర్తన, అలవాట్లపై తల్లిదండ్రులు నిరంతరం గమనించాల న్నారు. మత్తు నుంచి బయటకు రావడం కష్టమని, దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని సూచించా రు. మాస్టర్ మైండ్స్ విద్యార్థులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని రవికృష్ణ ప్రారంభించారు. కార్యక్రమంలో ఈగల్ పోలీస్ వింగ్ ఎస్పీ నగేష్‌బాబు, డీఎస్పీ అరవింద్, తెనాలి రెడ్ క్రాస్ చైర్మన్ భానుమతి తదితరులు పాల్గొన్నారు.

32 చెరువులు రూ.92.29 కోట్లు

● అమృత్ 2.0 పథకం కింద నిధులు
● మునిసిపాలిటీల్లోని చెరువుల ఆధునికీకరణ ● టెండర్లకు ఆహ్వానం..
రెండు నెలల్లో పనులు !


నరసరావుపేటలో ఎంపిక చేసిన కత్తవ చెరువు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

పురపాలక సంఘాల్లోని చెరువులకు మహర్దశ పట్టనుంది. భూగర్భ జలాలు పెంపునకు చెరువులను ఆధునికీకరించనున్నారు. అమృత్ 2.0 పథకం కింద ఈ పనులు చేపడుతున్నారు. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని మునిసిపాలిటీల్లో 32 చెరువులను అభివృద్ధి చేయనున్నారు. ఇందుకు రూ.92.29 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు టెండర్ల ప్రక్రియను పబ్లిక్ హెల్త్ శాఖ నిర్వహిస్తోంది. ఈ నెల 21న టెండర్ల ప్రక్రియ ముగియనుంది.

గుంటూరు కార్పొరేషన్ సహా మునిసిపాలిటీల్లో చెరువులు అక్రమణలకు గురయ్యాయి. పూడికతో రూపురేఖలు కోల్పోయాయి. ఈ నేపథ్యంలో పట్టణాల్లో భూగర్భ జలాలను పెంపొందించడమే.. అమృత్ పథకం లక్ష్యం. దీని కోసం చెరువుల అభివృద్ధికి ప్రణాళికలను రూపొందించారు. ఇప్పటికే సర్వే చేయించి చెరువుల హద్దులను నిర్ణయించారు. అలాగే ఆక్రమణలను గుర్తించి, వాటిని తొలగించేందుకు చర్యలు చేపడుతు న్నారు. పల్నాడు జిల్లాలో 13 చెరువులను రూ.32.72 కోట్లు, గుంటూరు జిల్లాలో కార్పొరేషన్ సహా 12 చెరువులు రూ.45.38 కోట్లు, బాపట్ల జిల్లాలో7 చెరువులను రూ.14.10 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేయనున్నారు.

అభివృద్ధి ఇలా..

ఆధునికీకరణకు ఎంపిక చేసిన చెరువులకు హద్దులు నిర్ణయిస్తారు. చెరువుల స్థలంలో ఉన్న ఆక్రమణలు తొలగిస్తారు. పూడిక తీసి, కట్టల ను పటిష్ట పరుస్తారు. రాతితో రిటైనింగ్ వాల్ నిర్మిస్తారు. కట్టలపై వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి, చెరువు వైపు ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తారు. పౌరులు నడిచేందుకు వీలుగా కట్టలను అభివృద్ధి చేస్తారు. సంబంధిత పనుల టెండర్ ఈ నెల 21న ముగియనుంది. రెండు నెలల వ్యవధిలో పనులు చేపట్టేందుకు పబ్లిక్ హెల్త్ శాఖ ఏర్పాట్లు చేస్తోంది.

నిధుల మంజూరు ఇలా..

మునిసిపాల్టీ	చెరువులు	నిధులు
పల్నాడు జిల్లా :		రూ కోట్లలో
● నరసరావుపేట	1	5.60
● చిలకలూరిపేట	5	3.68
● మాచర్ల	1	6.60
● పిడుగురాళ్ల	1	11.52
● సత్తెనపల్లి	1	0.72
● దాచేపల్లి	2	2.50
● గురజాల	2	2.10
గుంటూరు జిల్లా :		
● గుంటూరు	2	17.80
● మంగళగిరి, తాడేపల్లి	7	11.70
● పొన్నూరు	1	3.04
● తెనాలి	2	10.34
బాపట్ల జిల్లా :		
● చీరాల	2	3.05
● బాపట్ల	1	1.94
● రేపల్లె	3	4.10
● అద్దంకి	1	5.10

ఎంపీటీఎం ఘనంగా నిర్వహించాలి

1 అధికారులను ఆదేశించిన కలెక్టర్ వెంకటమురళి



బాపట్ల, జూలై 6 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఈ నెల 10న మెగాపేరెంట్ అండ్ టీచర్ మీటింగ్(ఎంపీటీఎం) 2.0, అమ్మపేరుతో ఒక మొక్క కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ జె.వెంకటమురళి అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. పిల్లల విద్య, ఆరోగ్య పురోగతిపై అవగాహన కల్పించడంతోపాటు పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రులను భాగస్వాములుగా చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమన్నారు. పిల్లల సామర్థ్యాలు, ప్రవర్తన, నడవడిక తదితర అంశాలను తల్లిదండ్రులకు తెలియజేస్తూ నేరుగా వారితో మాట్లాడడం కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థకు ప్రాణం పోసే, తల్లిదండ్రుల భాగస్వామ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. జిల్లా అటవీశాఖాధికారులు సూచించిన విధంగా ఎంఈవోలు నర్సరీల నుంచి మొక్కలను నిర్దేశించినట్లు పాఠశాలలకు సరఫరా చేయాలన్నారు.

తాగునీటి అవసరాలకే నీటి విడుదల

బాపట్ల, జూలై 6 (ఆంధ్రజ్యోతి): ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని చెరువులను నింపేందుకు పీటీ చానల్‌కు నీరు విడుదల చేసినట్లు ఇరిగేషన్ డీఈఈ షేక్.జకీర్‌అహ్మద్ తెలిపారు. బాపట్లలోని సమ్మర్‌స్టోరేజి ట్యాంక్ నుంచి తుమ్మలపల్లి వరకు నీటి సరఫరాను ఏఈ వెంకటరమణ, నీటి సంఘాల నాయకులతో కలిసి ఆదివారం డీఈఈ పరిశీలించారు. రైతులు తొందరపడి కాల్వలో నీటిని సాగు నీటి అవసరాలకు వినియోగించుకోరాదన్నారు. చెరువులు నింపిన వెంటనే సరఫరా నిలిపివేస్తామన్నారు. ఇందుకు రైతులు సహకరించాలని కోరారు.


పీటీ చానల్‌లో ప్రవహిస్తున్న నీరు

కొనుగోళ్లకు.. కొర్రీలు

● పొగాకు కేంద్రాల్లో మందకొడిగా సేకరణ
● నాలుగు జిల్లాల్లో 1952.50 ఎంటీల కొనుగోళ్లు
● ప్రభుత్వం రూ.270 కోట్లు విడుదల చేసినా పెరగని వేగం
● తేమ శాతం అధికంగా ఉందని ధరలో కోతతో రైతుల్లో ఆగ్రహం
● మంత్రి అచ్చెన్నాయుడు ఉన్నత స్థాయిలో సమీక్షించాలని కోరుతున్న రైతులు

గుంటూరు, జూలై 6 (ఆంధ్రజ్యోతి): కొనుగోళ్లలో ఉదారంగా ఉండాలి.. నిధులకు ఇబ్బంది లేదు.. రైతులు ఎక్కడా నష్టపోకూడదు. సాగుదారులందరూ సంతృప్తి చెందాలి.. అని ప్రభుత్వం పొగాకు కొనుగోళ్లకు సంబంధించి ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేసింది. అయితే ప్రభుత్వం సూచించినట్లుగా.. రైతులు ఆశించినంతగా బర్లీ పొగాకు కొనుగోళ్లు జరగడంలేదు. పొగాకు సేకరిస్తున్న ఏపీ మార్క్‌ఫెడ్, ఏఎంసీలు, డీసీఎంఎస్‌ల సిబ్బంది ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడం లేదు. ఎక్కడికక్కడ కొర్రీలతో సక్రమంగా కొనుగోళ్లు చేపట్టడం లేదు. ఈ కారణంగానే దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించ లేదన్న చందంగా బాపట్ల, పల్నాడు, గుంటూరు, ప్రకాశం జిల్లాలో పొగాకు కొనుగోళ్లు మందకొడిగా సాగుతున్నాయి. కొనుగోలు కేంద్రాలు తెరిచి ప్రాంతాన్ని బట్టి 20 నుంచి నెల రోజులు కావొస్తున్నా ఇంకా 10 శాతం కొనుగోళ్లు మా త్రమే జరిగాయి. ఏఎంసీ చిలకలూరిపేటలో చాలా తక్కువగా 73.22 మెట్రిక్ టన్నుల పొగాకు మాత్రమే ఇప్పటివరకు కొనుగోలు జరిగింది. ఇదే విధంగా ఏఎంసీ పంగులూరు, ఎస్‌డబ్ల్యూసీ పర్చూరులోనూ కొనుగోళ్ల వేగం పెరగడం లేదు. నాలుగు జిల్లాల పరిధిలో మొత్తం 11 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా ఇప్పటి వరకు కేవలం 21,367 బేళ్లు తీసుకురాగా 1952.50 మెట్రిక్ టన్నుల పొగాకు కొనుగోలు (మిగతా 8వ పేజీలో)


పర్చూరు మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రం

సంక్షేమానికి.. నిబంధనలు

● నిబంధనలతో అనర్హులుగా లబ్ధిదారులు
● పలు పథకాలు కోల్పోయి బాధితులు గగ్గోలు
● అమలుకు నోచుకోని 'షరతులు లేని సంక్షేమం' హామీ
● కొనసాగుతోన్న గత వైసీపీ ప్రభుత్వ సిక్స్‌స్టెప్ వడపోత

(గుంటూరు - ఆంధ్రజ్యోతి)

నిబంధనలకు మించి ఆస్తి ఉందని.. విద్యుత్ వినియోగం 300 యూనిట్లు దాటిందని.. కుటుంబంలో ఉద్యోగులు ఉన్నారని.. గతంలో ఎప్పుడో ఐటీ దాఖలు చేశారని.. ఇలా రకరకాల కారణాలతో సంక్షేమ పథకాలకు పలువురు దూరమయ్యారు. ఉండేందుకు ఇల్లు లేకపోయినా అధికారుల తప్పుగా వివరాల నమోదుతో మరికొందరు ఇటీవల తల్లికి వందనం అందుకోలేకపోయారు. గుంటూరులో ఓ కుటుంబానికి నివాసం ఉండేందుకు సరైన ఇల్లు లేకపోయినా వారి పేరుతో 15 విద్యుత్ మీటర్లు ఉన్నాయని తల్లికి వందనం పథకానికి అనర్హులు చేశారు. ఇదే పరిస్థితి గత వైసీపీ ప్రభుత్వంలో కొనసాగింది. సిక్స్‌స్టెప్ వడపోత పేరుతో పలువురు పథకాలకు దూరమయ్యారు. ఈ పరిస్థితుల్లో కూటమి నేతలు చెప్పినట్లుగా షరతులు లేని సంక్షేమం అమలు కాలేదు. లబ్ధిదారులు సంక్షేమ పథకాలు వస్తాయని ఆశించిన వారు ఇటీవల విడుదలైన తల్లికి వందనం అందుకోలేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగానే ఈ ప్రభుత్వంలో కూడా వడపోత, ఏరివేత కార్యక్రమం కొనసాగుతుండడంతో ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. గత ప్రభుత్వం సంక్షేమ పథకాల భారాన్ని తగ్గించుకోవడానికి నిబంధనల వడపోతకు శ్రీకారం చుట్టి పలువుర్ని అనర్హులను చేసింది. ప్రత్యేకించి ప్రత్యర్థి పార్టీలకు చెందిన కార్యకర్తలే టార్గెట్‌గా అప్పటి అధికార పక్షం ఈ విధానాలను అమలు చేసింది. దీంతో వారంతా కూటమి ప్రభుత్వం రాకకోసం ఎంతగానో ఎదురు చూశారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా అలాంటివారికి ఏమాత్రం ఊరట లభించలేదు. గత వైసీపీ ప్రభుత్వం నవరత్నాల పేరుతో హడావుడి చేసి ఆ తర్వాత సంక్షేమ పథకాల భారాన్ని తగ్గించుకునేందుకు సిక్స్‌స్టెప్ వెరిఫికేషన్‌ను అమలు చేసింది. దీంతో ఎందరో సంక్షేమ పథకాలకు దూరమయ్యారు. దీంతో ఆ ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురి కావాల్సి వచ్చింది. అయితే కూటమి ప్రభుత్వం కూడా అవే విధానాలను ఇప్పుడు కొనసాగించడం విశేషం. ఎన్నికల ప్రచారంలో షరతులు లేని సంక్షేమాన్ని అందిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. కానీ ఇచ్చిన మాట పక్కకు పెట్టి గత వైసీపీ ప్రభుత్వం చేపట్టినట్లుగానే నిబంధనలు అమలు చేస్తుండటంతో కూటమి శ్రేణుల్లోనూ ఆగ్రహాన్ని తెప్పిస్తోంది. షరతులు లేని సంక్షేమానికి కూటమి ప్రభుత్వం నీళ్ల వదలడంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది.

తప్పులు సరి చేయకుండానే..

గత వైసీపీ ప్రభుత్వ బాధితుల్లో ప్రధానంగా పింఛన్లు, తల్లికి వందనం కోల్పోయి నవారే ఎక్కువగా ఉన్నారు. వారంతా కూటమి ప్రభుత్వంలో మేలు జరుగుతుందని ఆశించారు. గత ప్రభుత్వ తప్పులను సరి చేస్తుంది.. పథకాలు అందుతాయని ఎదురుచూశారు. కానీ కూటమి ప్రభుత్వం వాటిని సరిదిద్దకపోగా, కొత్తగా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించలేదు. పైగా అవే విధానాలను కొనసాగిస్తోంది. త్వరలో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయనున్న నేపథ్యంలో తమకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చూడాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది.



బుల్లెట్ మిస్‌ఫైర్.. జవాన్ మృతి


ఆర్మీ జవాన్ రవి (ఫైల్‌ఫొటో)

నగరం, జూలై 6(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చిలకావారిపాలెం గ్రా మానికి చెందిన ఉప్పాల రవి(24) జమ్మూకశ్మీర్‌లో ఐదేళ్లుగా జవాన్‌గా సేవలందిస్తున్నారు. శనివారం రాత్రి విధుల్లో అతను మిస్‌ఫైర్ అయిన బుల్లెట్ తగిలి మృతి చెందాడు. అధికారుల ద్వారా ఈ విషాదకర వార్త తెలుసుకున్న జవాను కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.తల్లిదండ్రులు ఇమ్మానుయేల్, సీతామహాలక్ష్మి కన్నీటిపర్యంతమయ్యారు. వీరికి ఇద్దరు కుమారులు కాగా రవి చిన్నవాడు. రవి పార్థీవదేహానికి సోమవారం స్వగ్రామంలో సైనిక లాంఛ నాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

అవీ..ఇవీ..

పెంపుడు జంతువులతో జాగ్రత్తలు పాటించండి

● ఘనంగా ప్రపంచ జూనోసిస్ దినోత్సవం

చీరాల, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : ప్రతిఒక్కరూ పెంపుడు జంతువులతో జాగ్రత్తలు పాటించాలని పశువైద్యులు సజ్జా చిట్టిబాబు అన్నారు. ఆదివారం ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా ఉచితంగా రేబిస్ వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహించారు. ఈక్రమంలో సుమారు 56 పెంపుడు కుక్కలకు ఆయా జంతువుల యజమానులు వ్యాక్సినేషన్ నిర్వహించారు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ కచ్చితంగా పెంపుడు జంతువులకు వ్యాక్సిన్ అమలు చేయాలన్నారు. నిబంధనలు పాటించకుంటే వాటి నుంచి ఇతర జంతువులకు, మనుషులకు రోగాలు సంభవించే ప్రమాదముందని సూచించారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

23న సీపీఐ జిల్లా మహాసభ

అద్దంకిటౌన్, జూలై 6(ఆంధ్రజ్యోతి): సీపీఐ బాపట్ల జిల్లా రెండవ మహాసభ ఈ నెల 23న అద్దంకిలో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు. ఆదివారం స్థానిక భూపేష్ భవన్(సిపిఐ నియోజకవర్గ కార్యాలయం)లో మహాసభలకు సంబంధించిన కరపత్రాన్ని ఆ విష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 23వ తేదీ మహాసభ ప్రదర్శన, భారీ బహిరంగసభ, ప్రతినిధుల మహాసభలు జరుగుతాయన్నారు. ఈ మహాసభలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ , జల్లివిల్సన్, కేవీవీ.ప్రసాద్, సిహెచ్ కోటేశ్వరరావులు పాల్గొంటారని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి తుమ్మల పూర్ణచంద్రరావు, కోశాధికారి కేఎల్‌డి ప్రసాద్, కె. జనార్ధన్, వసంతరావు, మల్లికార్జునరావు, యాకోబు, దీలిప్ తదితరులు పాల్గొన్నారు.

నూతన పాలకవర్గం ఎన్నిక



ఎన్నికైన బ్రాహ్మణ నిత్య అన్నదానసత్రం నూతన పాలకవర్గం

అద్దంకి, జూలై6 (ఆంధ్రజ్యోతి): శింగరకొండ ప్రసన్నాంజనేయ బ్రాహ్మణ నిత్య అన్నదాన సత్రం కార్యవర్గం సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఆదిపూడి మోహనరావు, ఉపాధ్యక్షులుగా ముక్తినూతలపాటి వెంకటేశ్వరరావు, కంచిబొట్ల వెంకటసుబ్బయ్య, కార్యదర్శిగా పమిడిఘంటం చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శిగా పుట్టంరాజు సాయికుమార్, కోశాధికారిగా ధేనువకొండ సుబ్బారావు, గౌరవ ఆత్మీయ అంతరింగిక న్యాయ ధర్మ కార్యనిర్వహక సేవా నిర్వాహణాధికారి గా పశ్చిమ బెంగాల్ రిటైర్డ్ ఐపీఎస్ డాక్టర్ బొప్పూడి నాగరమేష్, గౌరవ అధ్యక్షుడుగా కోట శ్రీనివాస్, కమిటీ సభ్యులుగా దూర్బాకుల సుబ్రహ్మణ్యం, వంగర హరిశంకరావధాని, పుట్టంరాజు రామకృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎంవీఐ కార్యాలయం ఏర్పాటుకు ప్రతిపాదనలు

అద్దంకి, జూలై6(ఆంధ్రజ్యోతి): అద్దంకిలో ఎంవీఐ కార్యాలయం ఏర్పాటు ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద ఉన్నాయని జిల్లా రవాణాశాఖ అధికారి కృష్ణపరందామరెడ్డి అన్నారు. శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో ఆదివారం కృష్ణపరందామరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రవాణా శాఖ సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా అత్యధికశాతం సేవలను ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వ కల్పించిందన్నారు. కొద్దిరకాల సేవలకు మాత్రమే కార్యాలయాలకు రావాల్సి ఉంటుందన్నారు. నాన్ ట్రాన్స్‌పోర్టు ఆర్‌సీ కార్డులు తప్పనిసరి కాదని, అవసరమయ్యే వాహనచోదకులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని పొందవచ్చన్నారు. కార్డులతో పనిలేకుండా వాహనాల పత్రాలను తనిఖీ అధికారులకు చూపితే సరిపోతాయన్నారు.

కుక్కకాటుతో బాలునికి గాయాలు

మార్టూరు, జూలై6(ఆంధ్రజ్యోతి): మండలంలోని ద్రోణాదుల గ్రామంలో బాణావతు లక్ష్మీకుమార్ అనే 12 ఏళ్ల బాలుడిని ఇంటిలోనికి వెళ్లి వీధికుక్క కరిచి గాయపరిచింది. ఈ ఘటన ఆదివారం చోటుచేసుకొంది. ఈ సమయంలో ఇంటిలో బాలుని తల్లిదండ్రులు లేరు. వాస్తవంగా బాలుని వయస్సు 12 సంవత్సరాలు ఉన్నప్పటికి మానసికంగా, శారీరకంగా బాలుడికి ఎదుగుదల లేదు. బాలుని చెంపపై కుక్క గాయపరచడంతో, తరువాత ఇంటికి వచ్చిన తల్లి దండ్రులు అ విషయాన్ని గమనించి 108 వాహనంలో కుమారుడ్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.తరువాత మెరుగైన వైద్యం నిమిత్తం గుంటూరు తరలించారు.

టీడీపీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

మార్టూరు, జూలై6(ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు టీడీపీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వైసీపీ పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గాదె మధుసూదనరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మార్టూరులో ఇంటూరి ఫంక్షన్‌హాలులో వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'బాబుష్యూరిటీ-మోసం గ్యారంటీ' కార్యక్రమానికి మధుసూదనరెడ్డి ముఖ్య అతిథిగా హాజయర్యారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలను నెరవేర్చకుండా టీడీపీ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో పఠాన్ కాలేషావలి, జంపని వీరయ్య, ఉప్పలపాటి చెంగలయ్య, తాటి వెంకటరావు, గడ్డం మస్తానవలి తదితర మండలంలోని పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో 360 మందికి పరీక్షలు

మార్టూరు, జూలై6(ఆంధ్రజ్యోతి): మార్టూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర బైండ్ల కులస్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కాటూరి మెడికల్ కాలేజీ హాస్పిటల్, చినకోండ్రుపాడు వారు నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్యశిబిరాన్ని టీడీపీ నాయకులు తొండెపు ఆదినారాయణ, షేక్ రజాక్‌లు ప్రారంభించారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాలు మేరకు ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో 360 మందికి వైద్యులు పరీక్షలు నిర్వహించారు. వారందరికి తొలుత షుగర్, బీపీ పరీక్షలు చేశారు. దీంతో వారిలో 155 మందికి శస్త్ర చికిత్స చేయాలని వైద్యులు నిర్ణయించారు. కార్యక్రమంలో నాయకులు కమ్మ శివనాగేశ్వరరావు, కాకోలు వెంకటేశ్వర్లు, రాష్ట్ర బైండ్ల కులస్తుల సంక్షేమ సంఘం అధ్యక్షులు వల్లపుదాసు తిరుపతిరావు, ఉపాధ్యక్షులు సూరేపల్లి వెంకటశేషయ్య, మందపాటి అంజయ్య, నారాయణ, శ్రీనివాసరావు, నాగండ్ల రమేష్, సూరేపల్లి దిలీప్, గొర్రెపాటి నాగదుర్గయ్య, నాగండ్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలపై కొరవడిన పర్యవేక్షణ

● ఒకరిద్దరు మాత్రమే విధులకు హాజరు
● పలు పనులపై సచివాలయాలకు వచ్చి పడిగాపులు కాస్తున్న ప్రజలు



వేమవరంలోని గ్రామసచివాలయం

బల్లికురవ. జూలై 6 (ఆంధ్రజ్యోతి) : గ్రామ సచివాలయ ఉద్యోగులకు బదిలీలు జరుగుతాయని తెలిసి అక్కడ పనిచేసే ఉద్యోగులు బదిలీ ఉత్తర్వులు రాకముందే విధులకు డుమ్మా కొడుతున్నారు. తాము ఎలాగు బదిలీ అవుతామని చెబుతూ ప్రజలకు కూడా వారు పనులు సక్రమంగా చేయడం లేదు. ప్రతిరోజు పలు గ్రామాలలో ప్రజలు ఉద్యోగుల కోసం సచివాలయాల వద్ద పడి గాపులు కాస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ కూడా కొరవడడంతో ఉద్యోగులు ఇష్టారాజ్యంగా విధులకు వస్తున్నారని ఏ సమయంలో చూసిన ఒకరు ఇద్దరు మినహా మిగిలిన ఉద్యోగులు అందుబాటులో ఉండడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉద్యోగులు అందుబాటులో ఉండడం లేదని వేమవరం గ్రామ ప్రజలు ఎంపీడీవో కుసుమకుమారికి కూడా ఇటీవల ఫిర్యాదు చేయగా తాను జిల్లా కేంద్రంలో ఉన్నానని విచారణ చేస్తామని చెప్పడంతో ప్రజలు సచివాలయం వద్ద నుంచి వెనుదిరిగారు.

మండలంలోని 20 గ్రామ సచివాలయాలు ఉన్నాయి. వీటిలో సొంత మండల ఉద్యోగులకు తోడు ఐదేళ్లు పూర్తయిన ఉద్యోగులు అత్యధికంగా ఉన్నారు. వీరికి ప్రభుత్వం బదిలీలు చేసేందుకు కసరత్తు చేస్తోంది. దీంతో ఉద్యోగులు పదిరోజుల నుంచి సచివాలయాల విధులకు సకాలంలో హాజరు కావడం లేదు.! పింఛన్లను పంపిణీ చేసి విధులకు కొందరు ఉదయం వచ్చి మరలా సాయంత్రం ఒకసారి వచ్చి ముఖం చూపించి వెళుతున్నారని ప్రజల సమస్యలపై వారు స్పందించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. వేమవరం సచివాలయంలో ప్రతిరోజు ఒకరు ఇద్దరు మాత్రమే విధులకు వస్తున్నారని, మిగిలిన వారు ఉదయాన్నే వచ్చి సంతకాలు చేసి, ఫీల్డ్ విజిట్‌లు అంటూ అందుబాటులో ఉండడం లేదని ప్రజలు వాపోతున్నారు. కొందరు ఉద్యోగులు తాము ఎలాగైన బదిలీలో వెళుతున్నామని ఇంకా పనులు చేసేది ఏమీ లేదని కాలక్షేపం చేస్తున్నారని అధికారులు వెంటనే అన్ని సచివాయలను తనిఖీలు చేసి ఉద్యోగులు అందరు విధులకు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అధిక సచివాలయాల్లో ఉద్యోగులు అందుబాటులో ఉండడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత పది రోజుల నుండి సచివాలయాలు ఉద్యోగులు లేక బోసి పోతున్నాయని ప్రజలు అంటున్నారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ కూడా సక్రమంగా ఉండడం లేదని పేర్కొంటున్నారు.

బాబుజగ్జీవన్‌రాంకు ఘన నివాళి



జగ్జీవన్‌రాం విగ్రహానికి నివాళి అర్పిస్తున్న గౌరీఅమరనాథ్

చీరాల, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : దేశ రాజకీయాల్లో సైతం బాబూ జగ్జీవన్‌రాంకు ప్రత్యేక శైలి ఉందని యువనాయకులు గౌరీ అమర్నాథ్ పేర్కొన్నారు. ఆదివారం జగ్జీవన్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ముక్కోణం పార్క్ కూడలిలోని ఆయన విగ్రహానికి ఎంఆర్‌పీఎస్ నాయకులతో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయోద్యమంలో గాంధీజీ స్ఫూర్తితో నాటి బ్రిటీష్ పాలకులపై తిరుగుబాటు చేసినట్లు తెలిపారు. స్వాతంత్ర్య అనంతరం పార్లమెంటేరియన్‌గా సేవలందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బుడంగుంట్ల లక్ష్మీనరసయ్య, రావినూతల నాగేశ్వరరావు, దుడ్డు వందనం, రమేష్, సైమన్, శరత్, తేళ్ల రాంబాబు, అశోక్, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు. అలాగే వైసీపీ నేతల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.

ప్రజలకు ఎల్లప్పుడు తోడుంటా

ప్రజాహితమైన సంక్షేమానికి ఎల్లప్పుడు తోడుంటానని యువ నాయకులు గౌరీ అమ ర్నాథ్ అన్నారు. ఆదివారం ఎంజీసీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వయం ఉపాధి కల్పనపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రజల జీవన విధానాలను మెరుగు పరిచేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పీ4 ద్వారా ప్రత్యేక విధానాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. ఉపాధి అవకాశాలను మెరుగు పరిచేందుకు స్థానిక శాసనసభ్యులు ఎంఎం కొండయ్య ప్రత్యేక ప్రణాళిక చేస్తున్నట్లు వివరించారు.

కొనుగోళ్లకు.. కొర్రీలు

(5వ పేజీ తరువాయి)

చేశారు. ఇందుకు సంబంధించి రైతులకు రూ.17.09 కోట్లు చెల్లింపులు జరిగినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సంబంధిత అధికారులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి సమీక్షించాలని రైతులు కోరుతున్నారు.

రైతులపై భారం..

ప్రభుత్వం రూ.270 కోట్లు విడుదల చేసినా ప్రొక్యూర్‌మెంట్ వ్యవస్థలు స్పీడు పెంచడంలేదు. బర్లీ పొగాకు సాగు చేసి కొనుగోళ్లు జరగక రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం సాయం కోరింది. కేంద్రం నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం రంగంలోకి దిగింది. దేశంలో ఎక్కడా ఎప్పుడూ లేనట్లుగా రాష్ట్ర ప్రభుత్వమే గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో ప్రత్యేకంగా కేంద్రాలను ఏర్పాటు చేసి పొగాకు కొనుగోళ్లు చేపట్టింది. మొత్తం 11 కేంద్రాలను ఏర్పాటు చేసి పేర్లు నమోదు చేసుకున్న రైతులకు ఏ తేదీన సరుకు తీసుకురావాలనే దానిపై అధికారులు షెడ్యూల్ ఇచ్చారు. అయితే సాంకేతిక కారణాలతో పొగాకు కొనుగోలు కేంద్రాల్లో వేగవంతంగా ప్రాసెసింగ్ జరగడం లేదు. 20 శాతం వరకు తేమని అనుమతిస్తామని అధికారులు చెప్పారు. అయితే ఏ రైతు పొగాకు తీసుకొచ్చినా తేమ శాతం అధికంగా ఉందని ధరలో కోత పెడుతున్నారు. హైక్వాలిటీకి క్వింటాల్ రూ.12 వేలు, మీడియం క్వాలిటీకి రూ.9 వేలు, లోగ్రేడ్ రకానికి రూ.6 వేలు చెల్లిస్తామని మార్క్‌ఫెడ్ అధికారులు తెలిపారు. ఇప్పుడు రైతులు మీడియం క్వాలిటీలు తీసుకొస్తున్నా లోగ్రేడ్‌గా ముద్ర వేస్తున్నారు. కాగా పెదనందిపాడు పరిసర ప్రాంతాల్లో రైతులు దాదాపుగా 35 నుంచి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న గుంటూరులోని సీడబ్ల్యూసీ గోడౌన్‌కు తీసుకురావడానికి వ్యయప్రయాసలు పడాల్సి వస్తున్నది. దీని వల్ల రవాణా చార్జీలు పెరిగిపోతున్నాయి. నిబంధనల ప్రకారం అన్‌లోడింగ్ చార్జీలు వసూలు చేయడానికి వీల్లేదు. అయినప్పటికీ బేలుకు రూ.130 రూ.160 వరకు వసూలు చేస్తున్నారు. ఇందుకు అధికారులు ఎలాంటి అడ్డు చెప్పడం లేదు. ఈ కారణంగానే ఈ వారంలో రైతులు ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులుని రెండుసార్లు ప్రశ్నించారు. పొగాకు రైతులు అధిక సంఖ్యలో ఉన్న పెదనందిపాడులో కూడా మరో కేంద్రం ఏర్పాటు చేయాలని సాగుదారులు కోరుతున్నారు.

ఇప్పటి వరకు కొనుగోళ్లు ఇలా...

జిల్లా - సెంటర్	బేళ్ల సంఖ్య	కొనుగోళ్లు(టన్నుల్లో)	చెల్లింపు
బాపట్ల - ఇంకొల్లు	1083	100.229	రూ.98,58,150
„ - పంగులూరు	613	52.31	రూ.47,14,890
„ - పర్చూరు	3863	368.11	రూ.3,60,17,250
„ - బీకేపాలెం	1295	136.22	రూ.1,33,90,110
„ - చీరాల	29012	281	రూ.2,27,39,430
„ - పర్చూరు	786	75.78	రూ.68,86,590
గుంటూరు- గుంటూరు	2747	260.96	రూ.2,15,54,064
„ - పెదకాకాని	1515	132.88	రూ.98,74,350
పల్నాడు - చిలకలూరిపేట	817	73.22	రూ.59,05,620
„ - యడ్లపాడు	2443	205.04	రూ.1,68,50,070
ప్రకాశం - గుండ్లపల్లి	3303	266.7624	రూ. 2,31,26,496

భరద్వాజ రచనలు స్ఫూర్తిదాయకం



సుందరరావును సత్కరిస్తున్న నేతలు

చీరాల, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : సమాజంలో ప్రజాసమస్యలపై రచయత భరద్వాజ రచనలు స్ఫూర్తిదాయకమని, ప్రముఖ రచయిత డా.బీరం సుందర రావు అన్నారు. స్థానిక సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో ఆదివారం రచయత జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీత డా.రావూరి భరద్వాజ జయంతిని నిర్వహించారు. సాహితి సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రచనలు గొప్పతనాన్ని చాటారు. నిర్వాహకులు సుందర రావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాగవీరభద్రాచారి, యలమందరెడ్డి, జగదీష్, ప్రభాకర్, రాజ్ వినయ్‌కుమార్, హరిహరరావు, రామారావు, వడలి రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మోకాలి ఆపరేషన్‌కు ఎల్‌వోసీ మంజూరు

పంగులూరు, జూలై 6(ఆంధ్రజ్యోతి): మోకాలి శస్త్రచికిత్స కోసం పంగులూరు గ్రామానికి చెందిన వడ్డెంపూడికి శ్రీకాంత్‌కు రూ.1.25 లక్షల విలువైన ఎల్‌వోసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరైంది. గ్రామ టీడీపీ అధ్యక్షుడు బాచిన త్రివేణి, స్థానిక నేత చౌదరిబాబు ఆదివారం బాధితుడు శ్రీకాంత్‌కు ఆదివారం అందచేశారు. పంగులూరు గ్రామానికి చెందిన వడ్డెంపూడి శ్రీకాంత్‌కు ఇటీవల రోడ్డుప్రమాదంలో మోకాలికి గాయమైంది. వైద్యులు కాలికి శస్త్రచికిత్స అవసరమని గుర్తించారు. రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సీఎంఆర్ఎఫ్ ద్వారా నిధులు మంజూరు చేయించారు.

నిలిచిన వందే భారత్

● వీధికుక్కను ఢీకొనడంతో ఘటన
● సుమారు 25 నిమిషాలు ఆలస్యంగా నడిచిన రైలు



నిలిచిన వందేభారత్ రైలు

చీరాల, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : చీరాల రైల్వే స్టేషన్ సమీపంలో వందేభారత్ రైలు అర్ధంతరంగా నిలిచింది. ఆదివారం సాయంత్రం విజయవాడ వైపు నుండి చెన్నై వైపు వెళుతున్న రైలు చీరాల రైల్వే స్టేషన్‌లో ఓ వీధి కుక్క రైలు కింద పడి మృతిచెందింది. అయితే కళేబరం ఇంజన్ కింది భాగంలోని సెన్సిటివ్ భాగం(బ్రైజర్ డ్రాప్)కి తగలడంతో స్టేషన్ శివారు ప్రాంతానికి వెళ్లే సరికి రైలు నిలిచిపోయింది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది 25 నిముషాలు శ్రమించి కళేబరాన్ని తొలగించి మరమ్మతులు చేపట్టారు. అనంతరం రైలు యథాతథంగా కొనసాగింది.

యువకుడికి గాయాలు

● ద్విచక్రవాహనం అదుపుతప్పి పడడంతో ఘటన

అద్దంకిటౌన్, జూలై 6(ఆంధ్రజ్యోతి): మద్యంమత్తులో బైక్ అదుపుతప్పి పడి యువకుడు గాయపడిన ఘటన ఆదివారం సాయంత్రం అద్దంకి-మేదరమెట్ల రోడ్డులోని ధేనువకొండకాలనీ బలరామకృష్ణపురం సమీపంలో చోటుచేసుకొంది. అద్దంకి వైపు నుంచి మేదరమెట్ల వైపు బైకుపై వెళుతున్న యువకుడు ధేనువకొండ పునరావాలసకాలనీ సమీపంలో క్రాస్ రోడ్డు దాటిన తరువాత అదుపు తప్పి పడిపోయాడు. యువకుడి కంటి వద్ద, తలకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. వెంటనే అక్కడకు చేరుకున్న 108 సిబ్బంది గాయపడిన వ్యక్తికి ప్రాథమిక చికిత్స అందించి, అంబులెన్స్‌లో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అయితే యువకుడు అపస్మారక స్థితిలో ఉండడంతో ఎటువంటి వివరాలు తెలియరాలేదని వైద్యసిబ్బంది తెలిపారు.

భక్తిశ్రద్ధలతో మొహర్రం

చినగంజాం, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ముస్లింలు మొహర్రం పండుగను భక్తిశ్రద్ధలతో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పీర్లపండుగను నిర్వహించారు. మండలంలోని చినగంజాం, కడవకుదురు గ్రామాల్లోని పీర్ల చావిడిలో పీర్లను పలు రకాల పూలతో విశేషంగా అలంకరించి గ్రామాల్లోని ప్రధాన వీధులలో ఊరేగించారు. చినగంజాం, కడవకుదురు గ్రామాల్లోని వీధుల్లో కనకతప్పెట్లు, మేళతాళాలతో ముస్లిం యువకులు నృత్యాలు చేస్తూ ఊరేగింపు కార్యక్రమాన్ని జరిపారు. స్థానిక పీర్ల చావిడి వద్ద అగ్నిగుండం ఏర్పాటు చేసి నిప్పులో నడిచి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. అల్లాకు దూప, నైవేద్యం సమర్పించి బెల్లం పానకాన్ని భక్తులకు పంపిణీ చేశారు. మొహర్రాన్ని పురస్కరించుకుని మసీదులను, పీర్ల చావిడిలను రంగు, రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

అద్దంకిటౌన్, జూలై 6(ఆంధ్రజ్యోతి): ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు, ప్రజలు అందరు పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ మండల ప్రధాన కార్యదర్శి పి.తిరుపతిరెడ్డి కోరారు. ఆదివారం సీఐటీయూ, ఏఐటీయూసీ, ఆధ్వర్యంలో స్థానిక బంగ్లారోడ్డులోని అంబేద్కర్ విగ్రహం నుండి ప్రధాన రహదారిలో బైక్ ర్యాలీ నిర్వహించారు. వెంకటేశ్వర్లు, రఘుచంద్, రావులపల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నల్లబర్లీ కొనుగోలు కేంద్రాలు పెంచాలి : రైతుసంఘం

పంగులూరు: రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నల్లబర్లీ కొనుగోలు కేంద్రాలు పెంచాలని రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.కృష్ణయ్య కోరారు. ఆదివారం సాయంత్రం పంగులూరులో ఆయన విలేకర్లతో మాట్లాడారు. జిల్లాలో బర్లీ పొగాకు రైతుల అవసరాలకు తగినట్లుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదన్నారు. కేంద్రాలు తక్కువగా ఉండడంతో కొనుగోళ్లు ఆలస్యంగా సాగుతోందన్నారు. రోజుకు రెండు వందల చెక్కులకు మించి కొనుగోలు చేయని పరిస్థితి కేంద్రాలలో నెలకుందన్నారు. ఇంత తక్కువగా కొనుగోళ్లు చేస్తే ఎన్ని రోజులకు కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందని కృష్ణయ్య ప్రశ్నించారు. ఒక్కో కొనుగోలు కేంద్రంలో రోజుకు వెయ్యి చెక్కులు కొనుగోలు చేసేవిధంగా చర్యలు చేపట్టాలని కోరారు. రైతులవద్ద నిల్వఉన్న చివరి ఆకువరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ప్రభుత్వం చెబుతుంటే కొనుగోలు కేంద్రాలలోని బయ్యర్లు నిబంధనల పేరుతో ఎక్కువ చెక్కులను వెనుకకు పంపుతున్నారన్నారు. రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా కొనుగోళ్లు చేపట్టేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి



రామకూరులో స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు

పర్చూరు, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : తొలి ఏకాదశి పర్వదినాన్ని మండలంలోని ప్రజలు ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తొలి ఏకాదశి సందర్భంగా ఆయా వైష్ణవాలయాలు భక్తులతో కిక్కిరిసాయి. ఏటా పండుగులకు ప్రారంభం కూడా తొలి ఏకాదశి కావడం విశేషం. వేకువ జాము నుంచే భక్తులు పూజలు చేశారు. తొలిఏకాదశని పేలపిండి పండుగ అని పిలవడం విశేషం.

శాస్త్రోక్తంగా పూజలు

● పంగులూరు : తొలిఏకాదశి పర్వదినం సందర్భంగా రామకూరుకొండపై ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.. శ్రీబాల త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామిని దర్శించుకునేందుకు ఆలయానికి వేలాదిగా భక్తులు తరలిరావడంతో కొండపై సందడి నెలకొంది. స్వామివారిని, అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులు తీరడంతో ఆలయప్రాంగణం కిక్కిరిసింది. ఆలయ అర్చకులు ఉదయం 5 గంటల నుంచి స్వామివారికి పంచామృతాలతో రుద్రాభిషేకం, అమ్మ వారికి కుంకుమార్చన, ఆలయ గిరిప్రదక్షిణ, ప్రత్యేక పూజా కార్యక్రమాలు అర్చకస్వామి వెంకటేష్ బృందం శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులకు బొబ్బేపల్లి ఆంజనేయులు, రజనీ దంపతులు అల్పాహారం అందజేశారు. ఆలయకమిటీ దాతల సహకారంతో వేలాదిగా తరలి వచ్చిన భక్తులకు అన్న సంతర్పణ చేసింది. ఆలయ ఈవో సుబ్బారావు కమిటీ సహకారంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

● యద్దనపూడి,(మార్టూరు) : తొలి ఏకాదశి సందర్భంగా ఆదివారం యద్దనపూడి మండలంలోని చింతపల్లిపాడు గ్రామంలో చెన్నకేశవస్వామి దేవస్థానంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామి వారి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకులు నారాయణం శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి విశేషసేవలు, ప్రాతఃకాలసుప్రభాత తోమాల సేవలు, మూలమూర్తి అర్చనలు తదితర సేవా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులు భగవద్గీత పారాయణం చేశారు.

● మార్టూరు : తొలి ఏకాదశి సందర్భంగా మార్టూరు గ్రామంలోని ఘట్టేశ్వరస్వామి దేవస్థానం, చెన్నకేశవస్వామి దేవస్థానం, పాండురంగస్వామి దేవస్థానాల్లో భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పాండురంగస్వామి దేవస్థానంలో హరినామ సంకీర్తన భజన కార్యక్రమాన్ని 24 గంటలు భక్తులు చేశారు. కొంతమంది భక్తులు కోటప్పకొండకు వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు.

● చినగంజాం : మండల పరిధిలోని పలు గ్రామాల్లో తొలి ఏకాదశి పండగను భక్తులు ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక భూ సమేత భావనారాయణస్వామి దేవస్థానం, కన్యకాపరమేశ్వరి అమ్మవారి మందిరం, షిర్డీ సాయిబాబా ఆలయంలో, కడవకుదురు, చింతగుంపల్లె, గొనసపూడి, సంతరావూరు, పెదగంజాం, నీలాయపాలెం, రాజుబంగారుపాలెం తదితర గ్రామాల్లోని ఆలయాల్లో స్వామి వార్లను విశేషంగా అలంకరించి, పూజలు నిర్వహించారు. పూజలు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వినియోగం చేశారు.

బీజేపీ నాయకుల పూజలు

మార్టూరు : తొలి ఏకాదశి సందర్భంగా ఆదివారం మండలంలోని బొల్లాపల్లి గ్రామంలో జగన్మాత ఈశ్వరిమాతను జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు కొండముది బంగారుబాబు కుటుంబసమేతంగా దర్శించుకొని, అమ్మ వారికి పూజలుచేసి, చీర, సారెను సమర్పించుకున్నారు. కార్యక్రమంలో జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు పూసపాటి సాంబశివరావు, పంగులూరు మండల నాయకులు చేబ్రోలు రవిచంద్ర, కోళ్లపూడి సురేష్ బాబుతదితరులు పాల్గొన్నారు.

● అద్దంకి : తొలిఏకాదశి సందర్భంగా అన్ని దేవాలయాలలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అద్దంకి పట్టణంలోని కాకానిపాలెంలోని రంగనాయకస్వామి దేవాలయం, వెంకటేశ్వరస్వామి దేవాలయం, వేయిస్తంభాల గుడి, కమఠేశ్వరాలయం, పాత శివాలయం, పాత దామావారిపాలెంలోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, శింగరకొండలోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో స్వామి వార్లను ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వార్లను దర్శించుకున్నారు. ఆదివారం కావడంతో భక్తులు కుటుంబసభ్యులతో దేవాలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు.







రామలింగేశ్వరస్వామి, చింతపల్లిపాడులోని చెన్నకేశవస్వామి, అద్దంకిలో రంగనాయక స్వామి, శింగరకొండ ఆంజనేయస్వామి

ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
5
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు
సోమవారం 7 జూలై 2025

- అట్టహాసంగా రొట్టెల పండుగ ప్రారంభం
- తొలిరోజే భక్తజనంతో కిక్కిరిసిన దర్గా ప్రాంగణం
- సంప్రదాయబద్ధంగా సందల్‌మాల్
- ఏర్పాట్లు పర్యవేక్షించిన జిల్లా యంత్రాంగం

నేటి అర్ధరాత్రి గంధ మహోత్సవం





దర్గాలో సమాధులను దర్శించుకుంటున్న భక్తులు

ఆధ్యాత్మిక శోభ





కోరికల పండగ కోసం తరలివచ్చిన యాత్రికులతో నెల్లూరు నగరం కిక్కిరిసిపోయింది. ప్రధాన కూడళ్లే కాదు.. బారాషహీద్ దర్గాకు వెళ్లే అన్ని వీధులు భక్తుల రాకపోకలతో సందడిగా మారాయి. మతసామరస్యానికి ప్రతీకగా జరిగే రొట్టెల పండుగ ఆదివారం అట్టహాసంగా ప్రారంభమైంది. వరాల రొట్టెను అందుకునేందుకు భక్తజనం తరలిరావడంతో తొలిరోజే బారాషహీద్ దర్గా ప్రాంగణం కిక్కిరిసి పోయింది. స్వర్ణాల ఘాట్ వద్ద కోరికలు తీరిన భక్తులు మళ్లీ వచ్చి తమ రొట్టెలు వదిలి, కొత్త కోరికల రొట్టెలను అందుకున్నారు. వివాహం, సంతానం, సౌభాగ్యం, ఆరోగ్యం, ఉద్యోగం, ప్రమోషన్, గృహం, విదేశీయానం, విద్య వంటి రొట్టెలకు తొలిరోజు డిమాండ్ ఏర్పడింది. విద్య, ఉద్యోగం, రొట్టెల కోసం యువతీ యువకులు ఎగబడ్డారు. ఆదివారం అర్ధరాత్రి సందల్‌మాల్ భక్తిశ్రద్ధలతో మత పెద్దలు, ముస్లిం నేతలు ప్రజాప్రతినిధులు, పోలీసు బందోబస్తు మధ్య ఘనంగా జరిగింది. అర్ధరాత్రి దాటిన తర్వాత బారాషహీదుల సమాధులను శుభ్రం చేసి ముస్లిం మత పెద్దలు సంప్రదాయబద్ధంగా పూజలు, ప్రార్థనలు చేసి సమాధులకు గంధ లేపనం చేసి కొత్త గలేఫ్‌ను కప్పారు. పండుగలో ప్రధాన ఘట్టమైన గంధమహోత్సవం సోమవారం అర్ధరాత్రి తర్వాత జరగనుంది. ఈ వేడుకల్లో రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, మహ్మద్ ఫరూక్, పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి తదితరులు పాల్గొన నున్నారు. భక్తులకు ఎలాంటి లోటుపాట్లు రానీయకుండా అధికార యంత్రాంగం పటిష్ఠ చర్యలు చేపట్టింది. కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్ ఇతర అధికారులతో కలిసి దర్గా ప్రాంగణాన్ని కలియతిరిగారు. ఘాట్‌లో మత్స్య శాఖ, అగ్నిమాపక శాఖ, పోలీసు శాఖలు అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పర్యవేక్షించారు.



మాకూ కొంచెం రొట్టె ఇవ్వండి!



'అమాత్యా మా మొర ఆలకించు.. 'యువగళం' పేరిట జిల్లాలో పాదయాత్ర చేసిన మీకు అనేక సమస్యలు వివరించాము. మరీ ముఖ్యంగా నెల్లూరులో బీసీ భవన్ నిర్మాణం, కావలిలో 'అమృత్ పథకం' పైలాన్ ధ్వంసం, ఎన్టీఆర్ విగ్రహం తొలగింపు, భూ ఆక్రమణలు ఇలా అనేక సమస్యలు మీ దృష్టికి తెచ్చాము. అధికారంలోకి రాగానే అన్నిటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది దాటిపోయింది. బీసీ భవన్ పునాదుల దశ దాటలేదు.. పైలాన్, విగ్రహాలను ధ్వంసం చేసినవారు కాలర్ ఎగరేసుకుని తిరుగుతున్నారు. మీరు ఇచ్చినా హామీలే ఇప్పటికీ నెరవేరలేదయ్యా'

- నెల్లూరులో తెలుగుదేశం పార్టీ శ్రేణుల ఆవేదన ఇది.



నెల్లూరు : పునాదుల దశలోనే ఉన్న బీసీ భవన్

అమాత్యా.. ఆలకించు!



- ఆరేళ్లుగా పునాదుల దశ దాటని బీసీ భవన్
- కావలిలో అమృత్ పైలాన్ ధ్వంసం
- నిందితులెవరో తెలిసినా చర్యలేవీ!?
- ఎన్టీఆర్ విగ్రహం పెకలించినా దిక్కులేదు!
- నెరవేరని 'యువగళం' హామీలు
- నెల్లూరులో నేడు నారా లోకేష్ పర్యటన
- మంత్రి నిర్ణయంపై టీడీపీ శ్రేణుల్లో ఉత్కంఠ

● పునాదుల్లోనే బీసీ భవన్

నెల్లూరు, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో అధిక సంఖ్యలో ఉన్న బీసీల సంక్షేమం కోసం బీసీ భవన్ నిర్మాణానికి 2019లో టీడీపీ ప్రభుత్వం రూ.4.40 కోట్లు మంజూరు చేసింది. ఆ ఏడాది జనవరిలో కొండాయపాలెం గేటు వద్ద అప్పటి మంత్రులు కింజారపు అచ్చెన్నాయుడు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నారాయణ, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర శంకుస్థాపన చేశారు. ఈ భవన్‌లో కల్యాణ వేదికతోపాటు రూములు కూడా నిర్మించనున్నారు. బీసీలు తక్కువ ధరకు శుభకార్యాలు చేసుకోవడం ప్రధాన ఉద్దేశం. శంకుస్థాపన తర్వాత పునాదుల పనులు పూర్తయ్యాయి. ఈలోపు ఎన్నికలు జరిగి ప్రభుత్వం మారడంతో బీసీ భవన్ పనులకు బ్రేకులు పడ్డాయి. టీడీపీ ప్రభుత్వం ఈ భవన నిర్మాణాన్ని మొదలుపెట్టిందన్న ఒకే ఒక కారణంతో ఆ తర్వాత పనులు నిలిపేశారు. బీసీల నుంచి వ్యతిరేకత రావడంతో 2022లో మరోమారు బీసీ భవన్‌కు తూతూమంత్రంగా శంకుస్థాపన చేసి వదిలేశారు. బీసీ సంఘాలు ఎన్నిసార్లు విన్నవించుకున్నా వైసీపీ ప్రభుత్వం కనికరించలేదు.

● రూ.12 కోట్లతో ప్రతిపాదనలు

ఎన్నికలకు ముందు యువగళం పాదయాత్రలో నెల్లూరుకు వచ్చిన నారా లోకేష్ బీసీ భవన్ నిర్మాణానికి హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ భవనాన్ని పూర్తి చేస్తామని ప్రకటించారు. చెప్పిన విధంగానే కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక బీసీ భవన్‌కు కొత్తగా ఎస్టిమేషన్లు తయారు చేసి ప్రభుత్వానికి పంపారు. మొదట రూ.4.40 కోట్ల అంచనాలతో పనులు మొదలవగా ఇప్పుడు అవి సుమారు రూ.12 కోట్లకు చేరుకున్నాయి. ఈ ప్రతిపాదనలు ప్రభుత్వానికి చేరి కూడా ఆరు నెలలు దాటింది. కానీ ఇంత వరకూ అక్కడి నుంచి ఎటువంటి స్పందన లేదు. ప్రభుత్వ అనుమతులు కోసం జిల్లాలోని బీసీలంతా ఆశగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి నారా లోకేష్ సోమవారం జిల్లాలో పర్యటించనున్నారు. దీంతో ఆయన తన హామీని నిలబెట్టుకుంటూ బీసీ భవన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసేలా చొరవ తీసుకోవాలని బీసీలు కోరుతున్నారు.



2018, జనవరి 8న అప్పటి మంత్రి నారా లోకేష్ ఆవిష్కరించిన శిలాఫలకం ఇది. కావలి పట్టణవాసుల దాహార్తి తీర్చేందు కోసం అమృత్ పథకం కింద కేంద్రం నిధులు మంజూరు చేసింది. ఆ మేరకు పట్టణ నడిబొడ్డున ట్రంకు రోడ్డు అనుకుని 'అమృత్' పైలాన్‌ను ఆవిష్కరించారు. ఆ తర్వాత రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి రావటంతో కావలి ఎమ్మెల్యేగా ఉన్న రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పైలాన్ శిలాఫలకంపై వేసిన పేర్లలో ప్రోటోకాల్ పాటించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనూహ్యంగా 2020, ఏప్రిల్ 10వ తేదీ రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పైలాన్‌ను ధ్వంసం చేసి, స్థలాన్ని చదును చేశారు. ఆ పైలాన్ శిథిలాలను కావలి మందాటి చెరువులో గుర్తించారు. అప్పట్లో కేసు నమోదు చేసిన పోలీసులు ఆ తర్వాత ఆగంతకులు ఎవరో తెలియలేదంటూ కేసును క్లోజ్ చేశారు. ఈ వ్యవహారంపై అప్పట్లో యువగళం పాదయాత్రలో భాగంగా కావలికి వచ్చిన నారా లోకేష్‌కు టీడీపీ వర్గాలు ఫిర్యాదు చేశాయి. దానిపై చర్యలు తీసుకుంటామని అప్పట్లో హామీ ఇచ్చారు. అయితే, ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పైలాన్ కేసును రీఓపెన్ చేసి ఆ కేసులో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్ రెడ్డితోపాటు కొందరు వైసీపీ నాయకులను అప్పట్లో వైసీపీతో అంటకాగిన కొందరు జర్నలిస్ట్‌లను కలిపి 12 మందిపై కేసు కట్టారు. అయితే ఈ కేసులో ఆరోపణల కింద వారిని అరెస్ట్ చేశారే తప్ప ఆధారాలతో సమగ్ర విచారణ జరపకుండా కాలయాపన చేస్తున్నారు.

● ఎన్టీఆర్ విగ్రహం..

అలాగే వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మునుసూరు మహాలక్ష్మమ్మ ఆలయం వద్ద ట్రంకు రోడ్డు వెంబడి ఉన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని వైసీపీ నాయకులు పట్టపగలే ఎక్స్‌కవేటర్‌తో పెకలించి వేశారు. ఈ వ్యవహారంపై ఆధారాలతో సహా పోలీసులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇక కావలి ప్రాంతంలో ప్రభుత్వ భూముల ఆక్రమణ వ్యవహారం అందరికీ తెలిసిందే. తాము అపూర్వ సహోదరులమని చెప్పుకునే ఇరువురు నేతలమీద అనేక ఆరోపణలు వచ్చినా చర్యలు తీసుకోవడం లేదు.



కావలి : ఎన్టీఆర్ విగ్రహాన్ని పెకలిస్తున్న దృశ్యం (ఫైల్)

- కావలి, (ఆంధ్రజ్యోతి

మహావిష్ణువుగా పెంచలోరు

● జిల్లావ్యాప్తంగా వైభవంగా తొలి ఏకాదశి



నెల్లూరు (సాంస్కృతికం) /రాపూరు, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : హిందువుల తొలి పండుగ అయిన తొలి ఏకాదశిని ఆదివారం జిల్లావాసులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వైష్ణవ ఆలయాలతోపాటు అన్ని ఆలయాల్లో విశేష పూజలు, ప్రత్యేక అలంకారాలు, ఉత్సవాలు జరిగాయి. ఇంటింటా పూజలు, ఉపవాసాలు, పేలాలు, పిండివంటలతో ప్రజలు పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. నృసింహకొండ, తల్పగిరి రంగనాథస్వామి ఆలయం, కొండ బిట్రగుంట, ప్రసన్న అంజనేయస్వామి ఆలయాలతోపాటు జిల్లావ్యాప్తంగా అన్ని ఆలయాల్లో తిరుమంజనాలు, విశేష అలంకారాలు, విష్ణు సహస్ర నామ పూజలు, పారాయణాలు, పేట ఉత్సవాలు జరిగాయి. ఇక పెంచలకోనలో తొలి ఏకాదశిని భక్తిశ్రద్ధలతో మేళతాళాలు, మంగళవాయిద్యాల మధ్య అర్చకులు ఎంతో ఆడంబరంగా నిర్వహించారు. పాలకడలిలో శేషపాన్పుపై మహావిష్ణువు శయనిస్తున్నట్లుగా లక్ష్మీనృసింహుడు భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవర్లకు వివిధ రకాల ప్రత్యేక వంటకాలను తయారు చేయించి నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏసీ పోరెడ్డి శ్రీనివాసులురెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సిగ్నల్ లేకుండా.. వేగం తగ్గించడంతో..

- ముందు వెళుతున్న లారీని ఢీకొట్టిన బొలేరో వాహనం
- ఇద్దరు యువకుల దుర్మరణం
- మృతులిద్దరూ ఏలూరు జిల్లా వాసులు

గుడ్లూరు, జూలై 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తెట్టు దగ్గర జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారు జామున ముందు వెళుతున్న లారీ వేగం నెమ్మదించడంతో వెనుకవైపు వస్తున్న బొలేరో వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. పోలీసుల కథనం మేరకు, ఏలూరు జిల్లా నుంచి రొయ్యలలోడుతో చెన్నైకి వెళుతున్న బొలేరో వాహనం, గుడ్లూరు మండల తెట్టు దగ్గరకు రాగానే, ఒంగోలు నుంచి చెన్నైకి ముందు వెళుతున్న లారీ సిగ్నల్ వేయకుండా, ఒక్కసారిగా వేగం నెమ్మదించడంతో బొలేరో వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో డ్రైవర్ పక్కన కూర్చున్న ఇద్దరు యువకులు మృతి చెందారు. మృతుల్లో ఒకరు ఏలూరు జిల్లా కలిదిండి మండల బలిజపాలెంకు చెందిన బొలేరో వాహనం యజమాని కేతాసాయి (24)కాగా, మరొకరు ఏలూరు జిల్లా కలిదిండి మండలం మూలలంక గ్రామానికి క్లీనర్ తుట్టా నాగరాజు (19)గా పోలీసులు గుర్తించారు. ఈ ప్రమాదంలో బొలేరో వాహనం డ్రైవర్ సాయినాథ్ క్షేమంగా బయటపడ్డాడు. పోలీసులు ఈ సంఘటనపై కేసు నమోదుచేయడంతోపాటు, కర్ణాటకకు చెందిన లారీడ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం కోసం కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను బంధువులకు అప్పగించామని ఎస్ఐ వెంకట్రావు తెలిపారు.



ప్రమాదంలో దెబ్బతిన్న బొలేరో వాహనం

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

కిలో (రూ.లలో)	
బాయిలర్ లైవ్	125
స్కిన్ చికెన్	228
స్కిన్‌లెస్	250
కోడిగుడ్ల ధర (100)	570

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)	
ఒక గ్రాము ధర	రూ.9332
వెండి కిలో ధర	రూ. 111100
వెండి ఒక గ్రాము	రూ.114.10

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా టీకాలు వేయాలి

వలేటివారిపాలెం, జూలై 6(ఆంధ్రజ్యోతి) : గొర్రెలు, మేకలకు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు టీకాలు వేయించుకోవాలని పశువైద్యాధికారి సుదర్శన్ సుధాకర్ వాటి పోషకులకు సూచించారు. మండలంలోని పోకూరులో ఆదివారం గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకుడు సోమినేని తిరు మలరావు, పశువైద్య సిబ్బంది మహిత, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి వేడుకలు



కావలి : గీతామందిరంలో తులసి పూజలు నిర్వహిస్తున్న మహిళలు

కావలి/కావలిరూరల్, జూలై 6(ఆంధ్రజ్యోతి): తొలి ఏకాదశి వేడుకలను ఆదివారం కావలి పట్టణం, మండలంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివార్లను దర్శించుకున్నారు. హిందువుల తొలి పండుగ ప్రతి ఏటా ఆషాఢమాసం శుక్ల పక్ష ఏకాదశి నాడు జరుపుకోవడం ఆనవాయితీ. విష్ణుమూర్తికి అత్యంత ప్రీతి ప్రాయమైన తొలి ఏకాదశి రోజున భక్తులు తొలుత విష్ణుమూర్తిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక రైల్వేరోడ్డులోని గీతా మందిరంలో మహిళలు ప్రత్యేకంగా లక్ష తులసీ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొని లక్ష తులసి పూజలు చేస్తున్న మహిళలకు అభివాదం చేస్తూ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. కావలి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండావాలని వేడుకున్నారు. అలాగే గాలిగంగమ్మ ఆలయంలో జరిగిన అభిషేక కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే పాల్గొన్నారు.

● **అల్లూరు** : మండలంలోని అన్ని ఆలయాల్లో విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వేకువజాము నుంచే ఆలయాల్లో ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అల్లూరులోని శివాలయం, వేణుగోపాలస్వామి ఆలయం, పోలేరమ్మ ఆలయం, నార్తుమోపూరులోని శివాలయం, రామాలయం, వరదరాజస్వామి



అల్లూరు గ్రామంలో ఊరేగుతున్న కోదండరాముడు



బిట్రగుంట : స్వామి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

ఆలయంతోపాటు ఇస్కపల్లి శివాలయంలో ప్రత్యేక పూజాభిషేకాలు జరిగాయి. అల్లూరులో వేణుగోపాలుడు గ్రామోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు.

● **బిట్రగుంట** : బోగోలు మండలంలోని పలు ఆలయాల్లో తొలి ఏకాదశి పూజలు జరిగాయి. కొండబిట్రగుంట బిలకూట క్షేత్రంలో వెలసి ఉన్న ప్రసన్న వేంకటేశ్వరస్వామి, అమ్మవార్లను భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. బోగోలు, చెంచులక్ష్మీ పురం, చెన్నారెడ్డిపాలెం, జక్కేపల్లిగూడూరు, ఎస్‌జీవీ కండ్రిక గ్రామాల్లోని ఆలయాల్లో తొలి ఏకాదశి వేడుకలు నిర్వహించారు.

వైద్యుడు కనిపించే దేవుడు

● **ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

కావలి(టౌన్), జూలై 6(ఆంధ్రజ్యోతి): వైద్యుడు కనిపించే దేవుడని ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పేర్కొన్నారు. డాక్టర్స్ డే పురస్కరించుకుని ఐఎంఏ కావలి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రెడ్‌క్రాస్ రక్తనిధి భవనంలో మహిళలకు రొమ్ము, గర్భకోశ కేన్సర్‌పై అవగాహన సదస్సు, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఒక్కొక్కరికి రూ.5,000 విలువ చేసే కేన్సర్ నిర్ధారణ స్కానింగ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఐఎంఏ కావలి శాఖ అధ్యక్షుడు డాక్టర్ కె సుబ్బారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. నెల్లూరు రెడ్‌క్రాస్ కేన్సర్ ఆసుపత్రి వైద్యురాలు లక్ష్మీ కేన్సర్‌పై అవగాహన కల్పించారు. కాగా ఎమ్మెల్యే ఆమెను సత్కరించగా ఎమ్మెల్యే కుమార్తె డాక్టర్ వెన్నెల పాల్గొని వైద్య సేవలందించడంతో ఐఎంఏ ఆధ్వర్యంలో ఆమెను సత్కరించారు. ఈ వైద్యశిబిరంలో నారాయణ కేన్సర్ విభాగం వైద్యులతో పాటు 12 మంది గైనకాలజిస్టులు, 9 మంది రేడియాలజి స్టులు పాల్గొని సుమారు 250 మంది మహిళల కు కేన్సర్ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యుడు బెజవాడ రవికుమార్, ఐఎంఏ కార్యదర్శి గోపి, సీనియర్ గైనకాలజిస్టులు పద్మజ, నళినిపద్మ, శ్రీరామ్‌మనోహర్ పాల్గొన్నారు.

ఏకలవ్యుడు ఆదర్శంగా గిరిజనులు ఎదగాలి

జయంతి వేడుకలో వక్తలు



కల్లయ్యకు కేక్ తినిపిస్తున్న టీడీపీ నేత కిషోర్

కావలి(టౌన్), జూలై 6(ఆంధ్రజ్యోతి): గిరిజనులు ఏకలవ్య మహరాజ్‌ను ఆదర్శంగా తీసు కుని ఎదగాలని ఏపీ ఎరుకుల గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి కల్లయ్య పే ర్కొన్నారు. ఆదివారం ఏకలవ్యుడు జయంతి వే డుకలు పట్టణ టీకే నగర్‌లోని గిరిజన కాలనీలో ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా టీడీపీ పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, జిల్లా రైతు నాయకులు బొట్లగుంట శ్రీహరినాయుడు పాల్గొన్నారు. ముందుగా కల్లయ్యచే కేక్‌కట్ చేయించి ఆయనకు తినిపించారు. ఏకలవ్యుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే ఇటీవల టీడీపీ పట్టణ అధ్యక్ష కార్యదర్శిలుగా ఎన్నికైన కిషోర్, బాబురావులచే కేక్ కట్ చేయించి సత్కరించారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్ మాల్యాద్రి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ మనోధైర్యాన్ని పెంచుతుంది

బిట్రగుంట, జూలై 6(ఆంధ్రజ్యోతి): తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ మనోధైర్యాని పెంచుతుందని జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం గంగాధర్‌రావు అన్నారు. బోగోలు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తైక్వాండో వేసవి శిక్షణ శిబిరంలో శిక్షణ పొందిన విద్యార్థులకు బిట్రగుంట రైల్వే ఫుట్‌బాల్ క్రీడామైదానంలో ఆదివారం సర్టిఫికెట్లు అందజేశారు. నెలరోజుల పాటు ఇంటర్‌నేషనల్ మాస్టర్ ఈ.రవిగన్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ నాయకులు బీ.బర్నాడ్, ఎం.శ్రీనివాసులు, ఎం.స్వర్ణ న్‌రాజు, కే.శ్రీనివాసులు, ఎన్.శ్రీనివాసలు యాదవ్, రైల్వే పెన్షనర్స్ కార్యదర్శి గోవిందరాజులు, దాతలు మునీర్, జహీర్ పాల్గొన్నారు.

వైసీపీ రాష్ట్ర సహాయ కదర్యాదర్శిగా ధనకోటి

ఉలవపాడు, జూలై 6(ఆంధ్రజ్యోతి) : వైసీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరిగా ఉలవపాడు అంబేడ్కర్ నగర్‌కు చెందిన వెలిచర్ల ధనకోటిని నియమిస్తూ ఆ పార్టీ అధిష్టానం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసిందని ధనకోటి ఒక ప్రకటనలో తెలిపారు. తన సేవలను గుర్తించి రాష్ట్రస్థాయి పదవికి ఎంపిక చేసిన వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డికి, కందుకూరు వైసీపీ ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్, మండల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

బాబుజగ్జీవన్‌రావుకు ఘన నివాళులు



జగ్జీవన్‌రావుకు నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

కావలి(టౌన్), జూలై 6(ఆంధ్రజ్యోతి): మాజీ ఉప ప్రధాని బాబుజగ్జీవన్‌రావు వర్ధంతి సందర్భంగా ఆదివారం ట్రంకు రోడ్డులోని జగ్జీవన్ రావు విగ్రహానికి ఎమ్మార్పీఎస్ నేతలు పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విజయమ్మ, కిరణ్, సాల్మన్, మంద రమేష్, శామ్యూల్, శేఖర్, మదన్ పాల్గొన్నారు.

● ముసునూరులోని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆయన దేశానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీ.కామరాజు, పీ.మాల్యాద్రి, ఏ.మాల్యాద్రి, జీ.ప్రసన్న, కే.కామయ్య, రాజేష్‌లు పాల్గొన్నారు.

పేద మహిళకు ఆర్థికసాయం

కావలి, జూలై 6(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కాటంరెడ్డి వారివీధికి చెందిన పేద ఆర్యవైశ్య మహిళ పొన్నూరు మహాలక్ష్మమ్మ వైద్యం కొరకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండటంతో ఆమెకు ఆర్యవైశ్య సంఘం నేతలు రూ.40 వేలు ఆర్థికసహాయం అందచేశారు. స్థానిక 33వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ అమరా వేదగిరి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఆదివారం శ్రీవాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థాన కల్యాణ మండపంలో ఆ నగదును ఆమెకు అందచేశారు. ఈ కార్యక్రమంలో తటవర్తి రమేష్, బలసా ప్రసాద్, చలవాది కిరణ్, గాదంశెట్టి మధుసూదనరావు, మామిడి రామకృష్ణ, చీదెళ్ల కిషోర్, నల్లూరు రమేష్ పాల్గొన్నారు.

గడ్డివామి దగ్ధం

● **రూ.లక్ష నష్టం**

అల్లూరు, జూలై 6(ఆంధ్రజ్యోతి): అగ్నిప్రమాదంలో 15 ఎకరాల గడ్డివామి దగ్ధమైన ఘటన అల్లూరు పట్టణ పరిధిలోని మారుతీ కాలనీలో శనివారం అర్ధరాత్రి జరిగింది. స్థానిక రైతు పిల్లి నాంచారమ్మ గేదెల కోసం కొనుగోలు చేసుకున్న గడ్డివామికి ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు కావాలనే నిప్పంటించినట్టు బాధితురాలు వాపోయింది. ఒక్కసారిగా మంటలు ఎగసి పడ్డాయి. సమాచారం అందుకు న్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పారు. దీంతో రూ.లక్ష నష్టం వాటిల్లినట్టు బాధితురాలు పేర్కొంది.

అధ్యాపకుడికి ఎన్‌పీటీఈఎల్ బిలీవర్స్ అవార్డు

కందుకూరు, జూలై 6(ఆంధ్రజ్యోతి): కందుకూరు ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఐ.రామకోటేశ్వరరావు ఎన్‌పీటీఈఎల్ బిలీవర్స్ అవార్డును అందుకున్నారు. భారత ప్రభుత్వ మానవవనరుల అభివృద్ధి శాఖ అధీనంలోని ఈ సంస్థ నుంచి రామకోటేశ్వరరావు అవార్డు అందుకోవటం గర్వకారణమని కళాశాల టెక్నికల్ డైరెక్టర్ కె.విజయ్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రామకోటేశ్వరరావు నాలుగు ఆన్‌లైన్ టెక్నికల్ కోర్సులు, అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ నెట్‌వర్క్స్, డేటా మైనింగ్, సాఫ్ట్ కంప్యూటింగ్, క్లౌడ్ కంప్యూటింగ్‌లను విజయవంతంగా పూర్తిచేయటం ద్వారా ఈ అవార్డుకు అర్హత సాధించారని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టరు సీహెచ్ రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ వీ. హరిబాబు, డాక్టరు ఎం.లక్ష్మణరావులు అభినందించారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం

కందుకూరు, జూలై 6(ఆంధ్రజ్యోతి): కందుకూరు పట్టణానికి చెందిన సుల్తాన్‌బాషా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనకు అత్యవసర వైద్యచికిత్స కోసం ఐఎఫ్‌సీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రూ.20 వేలు ఆర్థికసహాయం అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు షేక్ షంషేర్, సాజిద్, హఫీజ్, ఆయుబ్‌ఖాన్‌పఠాన్, షంషుద్దీన్, షేక్ నాయబ్‌రసూల్ తదితరులు పాల్గొన్నారు.

కుక్కల నుంచి మనుషులకు రేబిస్ వ్యాధి

● **పశుసంవర్ధకశాఖ ఏడీ చెన్నకేశవులు**



పెంపుడు కుక్కకు టీకా వేస్తున్న డాక్టర్ చెన్నకేశవులు

వలేటివారిపాలెం, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : రాబిస్ అనే వ్యాధి చాలా ప్రమాదకరమని, అది కుక్కల నుంచి మనుషులకు సంక్రమిస్తుందని వెటర్నరీ ఏడీ డాక్టర్ ఎంతోటి చెన్నకేశవులు చెప్పారు. వలేటివారిపాలెం ఏరియా పశువైద్యశాలలో వరల్డ్ జూనోసిస్ డే సందర్భంగా ఆదివారం పెంపుడు కుక్కలకు టీకాలు వేసి మాట్లాడుతూ పెంపుడు కుక్కలకు ఏడాదికి ఒకసారి ఈ వ్యాక్సిన్ వేయించుకున్నట్లయితే ఈ వ్యాధి నుంచి పెంపుడు కుక్కలతో పాటు మనల్ని మనం రక్షించుకోవచ్చని తెలిపారు. ఈ వ్యాక్సిన్ స్థానిక పశువైద్యశాలలో అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ వ్యాధి పట్ల పెంపుడు కుక్కల యజమానులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వాసంతి, లైవ్‌స్టాక్ అసిస్టెంట్ శ్రీలత, సిబ్బంది కిరణ్, రమేష్, శ్రీమాన్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో తొలి ఏకాదశి పూజలు



కామాక్షిదేవికి ఆషాఢ సారెను ఊరేగింపుగా తీసుకొస్తున్న మహిళలు

ఆత్మకూరు, జూలై 6 (ఆంధ్రజ్యోతి): తొలిఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం, అలఘనాథస్వామి తదితర ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజాము నుంచే ఉపవాసాలు ఉండి దేవునికి నైవేద్యాలు సమర్పించి పూజలు చేసి తీర్థప్రసా దాలు స్వీకరించారు.

●**సంగం:** తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకుని సంగమేశ్వరాలయంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో చండీయాగం నిర్వహించారు. ఈ సందర్భంగా కామాక్షిదేవి, సంగమేశ్వరస్వామికి అభిషేకాలు నిర్వహించారు. కామాక్షిదేవి మూలవిరాట్‌ను శాకాంబరి (కూరగాయలతో) అలంకరించారు. సాయంత్రం మహిళలు పోలేరమ్మ ఆలయం నుంచి ఆషాఢ సారెను ఊరేగింపుగా తీసుకువచ్చి కామాక్షిదేవికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

●**అనంతసాగరం:** మండలంలోని బొమ్మవరం పంచాయతీ చాపురాళ్లపల్లిలో వేణుగోపాల స్వామి ఆలయంలో ఆదివారం తొలి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు.

●**ఉదయగిరి:** తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని గండిపాళెం, ఉదయగిరి, ఎర్రబల్లి గడ్డ, గుడినరవ, అప్పసముద్రం తదితర గ్రామాల్లోని శివాలయాలు, రామాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివార్లకు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

10న గురుపౌర్ణమి వేడుకలు

ఆత్మకూరు, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని శివాలయ ప్రాంగణం, మెయిన్ బజార్‌లోని సాయిబాబా మందిరాల్లో ఈనెల 10వ తేదీన గురుపౌర్ణమి వేడుకలను వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శివాలయ ప్రాంగణంలోని సాయిబాబా మందిరంలో వేకువజాము నుంచే ప్రత్యేక పూజలు, కాగడ హారతి, 7.30 గంటలకు భక్తులతో స్వయంగా అభిషేకం, సామూహిక విష్ణు సహస్రనాయ పారాయణం, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేయనున్నట్లు పేర్కొన్నారు.

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం జూలై 6 (ఆంధ్రజ్యోతి): సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి ఆదివారం 199 క్యూసెక్కుల ప్రవాహం వస్తుండగా 30 టీఎంసీలు నిల్వ ఉంది. ఉత్తర కాలువకు 425, దక్షిణ కాలువకు 400, పెన్నాడెల్టాకు 2,600 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నారు.

భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

ఏఎస్ పేట, జూలై 6 (ఆంధ్రజ్యోతి): నెల్లూరులోని బరాషాహీద్ దర్గాలో రొట్టెల పండగ సందర్భంగా ఏఎస్ పేట దర్గాకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు దర్గా ఈవో హసాసేన్ ఆదివారం తెలిపారు. దర్గాలో దర్శనానికి క్యూ లైన్లు, తాగునీరు, ఉచిత భోజనం తదితర ఏర్పాట్లు చేశామన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

కలువాయి, జూలై 6 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఆదివారం స్థానిక గిరిజన కాలనీలో సుంకర బుజ్జమ్మ పూరిల్లు దగ్ధమైంది. ఇంట్లోని వస్తువులన్నీ బూడిదైపోయాయి. బాధితురాలు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో వారు వచ్చి ఇంటిని పరిశీలించారు.

రేపు వైఎస్సార్ జయంతి

వలేటివారిపాలెం, జూలై 6(ఆంధ్రజ్యోతి): స్థానిక వైసీపీ కార్యాలయంలో మంగళవారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని విజయవంతం చేయాలని వైసీపీ మండల అధ్యక్షుడు అనుమోల లక్ష్మీనరసింహం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఒక్కొక్కటిగా ఎన్నికల హామీలు అమలు : మంత్రి ఆనం



కొలగట్లలో కరపత్రాలు పంపిణీ చేసి ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

సంగం, జూలై 6 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలుచేస్తూ వస్తోందని రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన మండలంలోని కొలగట్ల గ్రామం ఎస్సీ కాలనీలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. స్థానిక టీడీపీ నాయకులతో కలిసి కాలనీలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందచేసి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఆగస్టు 15 తేదీ నుంచి అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారని తెలిపారు. రూ. 75 కోట్లతో నెల్లూరు జాతీయ రహదారి నుంచి సంగం బ్యారేజీకి అనుసంధాన రోడ్డుకు ప్రతిపాదనలు పంపామన్నారు. వీర్లగుడిపాడు నుంచి నేరుగా సంగం వచ్చేందుకు రూ. 25 కోట్లతో బీరాపేరుపై వంతెన, రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామన్నారు. స్థలం ఉండి కాలనీ ఇళ్లు కావలసిన వారికి కాలనీ ఇళ్లు, స్థలాలు లేనివారికి స్థలాలు ఇచ్చి కాలనీ ఇళ్లు మంజూరుతో పాటు ఒక్కొక్క ఇంటికి రూ. 3.5 లక్షలు కేటాయించనున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీలతో పాటు అభివృద్ధి, సంక్షేమ పథకాలన్నింటినీ అమలుచేసే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ మండల, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

●**అనంతసాగరం:** ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మండల టీడీపీ అధ్యక్షుడు మెట్టుకూరు కృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా బొమ్మవరం, అగ్రహారం, చాపురాళ్లపల్లి గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు వివరించారు. కార్యక్రమంలో సాగరం చెరువు నీటి సంఘం అధ్యక్షుడు రాపూరు సుబ్బారెడ్డి, కాసా పెద్దసూరా రెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

●**ఉదయగిరి:** మండలంలోని తిరుమలాపురం ఎస్టీ కాలనీలో ఆదివారం టీ డీపీ మండల అధ్యక్షుడు చింతన బోయిన బయన్న ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకోవ డంతో పాటు ఏడాది పాలనపై కరపత్రాలు అంద జేశారు. కార్యక్రమంలో నాయకులు ఆలా రమేష్, బొజ్జా నరసింహులు, ఉప్పుటూరి పెద వెంకటయ్య, నల్లిపోగు నరసిం హులు, మద్దిశెట్టి వెంకటేశ్వర్లు, కొండలరావు, వేమూరి ప్రసాద్, రాగి మాలకొండయ్య, మాధవ, వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.

●**ఉదయగిరి రూరల్:** మండలంలోని గం డిపాళెంలో ఆదివారం సుపరిపాలనలో తొలి అడు గు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలపై కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఐటీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రెడ్డిబత్తిన ఉమాసాయిరాం, మాజీ ఎంపీటీసీ అడుసుమల్లి వెంకటేశ్వర్లు, నాయకులు షేక్ ఇమామ్, కిరణ్, కొండలరావు, శ్రీను, వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.

●**కందుకూరు:** ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ నేతలు పేర్కొన్నారు. సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని ఆదివారం ఆపార్టీ నేతలు కందుకూరు పట్టణంలోని పలు వార్డుల్లో, మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించారు. యూనిట్ ఇంచార్జిలు, బూత్ ఇంచార్జిలు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి ఏడాదికాలంలో తెలుగుదేశం ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. పలుకూరులో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బి. కృష్ణారెడ్డి, నాయకులు గుళ్లా శ్రీనివాసులు, పచ్చవ తిరుపతిస్వామి, బొద్దులూరి కొండలరావు, రావుల రవి, ఈదర సుధాకరరావు, బెల్లం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని నిర్వహించిన కార్యక్రమాలలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు. 8వ వార్డు ఆదిఆంధ్ర కాలనీలో వార్డు అధ్యక్షుడు పర్సు నాగేశ్వరరావు, తదితరుల ఆధ్వర్యంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో మొహర్రం వేడుకలు



బోగోలులో పెద్దపీరు ఎత్తుకుని గుండం తొక్కుతున్న భక్తుడు

వరికుంటపాడు (ఉదయగిరి రూరల్), జూలై 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తోటలచెరువుపల్లిలో నిర్వహిస్తున్న మొహర్రం వేడుకల్లో భాగంగా ఆదివారం పెద్ద సరిగెత్తు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హక్కుదారులైన దొడ్లా మౌలాలీ నివాసం నుంచి మౌలాలీ స్వామి, అక్బర్‌అలీ పీర్లను ప్రత్యేకంగా అలంకరించి పీర్లు, గంధాన్ని పీర్ల చావిడికి చేర్చారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేపట్టిన ముజావర్లు గంధాన్ని భక్తులకు పంచిపెట్టారు. భక్తులకు మారెళ్ల రవి అన్నప్రసాద వితరణ చేపట్టారు.

●**ఉదయగిరి:** స్థానిక ఆస్థాన ఖాదరియాలో ఆదివారం మొహర్రం ప్రార్థనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత సూఫీ సజ్జాదా నషీన్ కౌన్సిల్ జాతీయ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అహమద్‌బాషా ఖాలీది, జిల్లా మైనార్టీ నాయకుడు రియాజ్, ఎంపీటీసీ ఎస్దాని మస్తాని, ఖాదరియా ఆస్థాన ముఖ్యులు మిదాయిగిరి అహమద్, ఫరుద్దీన్, నజీర్ పాల్గొన్నారు.

●**సీతారామపురం:** మండల కేంద్రంతో పాటు తురకపాలెం, ఎగువపాలెం, నారాయణంపేట, పబ్బులేటిపల్లి గ్రామాల్లో మొహర్రం వేడుకలు ఆదివారం ముగిశాయి. వేకువజామునే పీర్ల గ్రామోత్సవం నిర్వహించారు. సాయంత్రం అగ్నిగుండాలను మూసివేసి పీర్లను మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆయా గ్రామాల్లోని పీర్ల చావిడుల వద్దకు తీసుకెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పీర్ల గ్రామోత్సవానికి ఉదయగిరి సీఐ వెంకట్రావు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

● **బిట్రగుంట:** బోగోలు మండలంలో మొహర్రం సందర్భంగా ఆదివారం పలుచోట్ల అగ్నిగుండం ప్రవేశం జరిగింది. బోగోలు బజారులోని పీర్ల సావిడి వద్ద తెల్లవారు జామున మౌలాలీ పెద్దపీరుతో పాటు మరో 20 పీర్లను ఎత్తుకుని అగ్నిగుండం తొక్కారు. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకుడు షేక్.గౌస్‌బాషా, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

ఘనంగా దీన్ దయాళ్ జయంతి



దీన్‌దయాళ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

ఉదయగిరి, జూలై 6 (ఆంధ్రజ్యోతి): జన సంఘ్ వ్యవస్థాపకుడు పండిట్ దీన్ దయాళ్ జయంతి వేడుకలను ఆదివారం స్థానిక బీజేపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

శ్యాంప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి



శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు

కావలి(టౌన్), జూలై 6(ఆంధ్రజ్యోతి) : డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఆదివారం బీజేపీ కార్యాలయంలో నిర్వహించారు. ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ ఉజ్వల భవిష్యత్ కోసం ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నేతలు వింతా రంగారెడ్డి, అమరా సుబ్బారావు, బ్రహ్మానందం, కిరణ్, సీవీసీ సత్యం, లక్ష్మీనారాణ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

ఆత్మకూరు, జూలై 6 (ఆంధ్రజ్యోతి): మున్సిపాల్టీ పరిధిలో ఇటీవల మృతిచెందిన వారి కుటుంబ సభ్యులకు సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వరరెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. 1వ వార్డులో పొట్లూరి జయమ్మ, వడ్డి వెంకటేష్, 3వ వార్డులో షేక్ కరీమున్నీసా, 12వ వార్డులో పి చిన్నమ్మ, 23వ వార్డులో షేక్ ఖాశింషా, షేక్ ఖాదర్‌బాష, 15వ వార్డులో చంద్రపాటి పెంచలయ్య కుటుంబాలను ఆయన పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.10 వేల వంతున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు కంచి పరమేశ్వరరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.